ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 02, ఏప్రిల్ 2025 16 పేజీలు





# 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల

16వ పేజీలో...



## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో..

# ఆరంభ శూరత్వం

### సన్నబియ్యం పంపిణీకి మంత్రులు దూరం

భగ్గుమన్న కాంగ్రెస్ కార్యకర్తలు

రాష్ట్రమంతటా పండుగ వాతావరణం

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త :** సన్నబియ్యం పంపిణీ పథకం పై జనంలో మంచి స్పందన ఉన్న మంత్రులు, కీలక పదవులు అనుభవిస్తున్న కాంగ్రెస్ నేతలు తమకేమీ పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం పట్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి లాంఛనంగా ప్రారంభమైనప్పటి కి ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఎక్కడా పాల్గొనక పోవడం పట్ల సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.పొరుగునే ఉన్న నల్గొండ ఉమ్మడి జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంతో అట్టహాసంగా సన్న పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఖమ్మం ఉమ్మడి జిల్లాలో మాత్రం మంత్రులతో పాటు నామినేటెడ్ పోస్టులు అనుభవిస్తున్న నేతలు పాల్గొనక పోవడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు నుంచే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ లో గత మూడు రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే...!ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అందించాలనే లక్షతో కోట్లాది రూపాయలు ఖర్చయినప్పటికి ప్రతిష్టాత్మకంగా తీసుకుని,ప్రారంభించినట్లు చెప్పారు.ఆయా జిల్లాలలో ఉన్న మంత్రులు,ప్రజా ప్రతినిధులు...ప్రభుత్వ పదవులు అనుభవిస్తున్న వారు పండుగ వాతావరణం తలపించేలా సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించాలని హితబోధ చేశారు.కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేతలు ఎవ్వరూ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనక పోవడం పట్ల అధికార పార్టీ కింది స్థాయి కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు.

2వ పేజీలో...

## ఆక్రమిత స్మశాన డొంక స్థలాన్ని..

# స్వాధీనం చేసుకోండి

హైడ్రా తరహా నిర్ణయాలకు శ్రీకారం..?

త్వరలోనే పట్టణంలోని ఆక్రమిత భూములపై సర్వే

వార్త కథనంపై తుది కదలిక



ఆక్రమణలో ఉన్న భూమిలో వెలసిన భవనాలు



16వ పేజీలో...

### అధికారుల ప్రాథమిక నివేదిక పై డిప్యూటీ సీఎం

**మధిర, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఆక్రమిత స్థలాలు, చెరువులు నాళాలు స్వాధీనంపై హైడ్రా పేరుతో సారించిన దృష్టి మధిర మున్సిపాలిటీ పరిధిలో కూడా శ్రీకారం చుట్టనుందని తెలుస్తోంది.మధిర పట్టణంలో ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయానికి సమీపంలో ఉన్న హిందూ స్మశాన వాటిక పరిధిలో ఉన్న 10.2 ఎకరాల స్థలం, దానికి ఆనుకొని ఉన్న డొంక స్థలం ఆక్రమణ లపై ఎట్టకేలకు స్వా ధీనం చేసుకునేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మోఖిక ఆదేశాలు ఇచ్చా రు. సర్వే నెంబర్ 424 స్మశాన వాటిక స్థలం, దానికి అనుబంధంగా ఉన్న డొంక పై ప్రభాతవార్త ప్రచురించిన కథనంపై స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క ఈ ఏడాది జనవరి 17న జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఆదేశాలతో హిందూ స్మశాన వాటిక స్థలంతో పాటు సమీపంలో ఉన్న డొంక దారి స్థలంపై జిల్లా సర్వే అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ల సంయుక్త పర్యవేక్షణలో సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే.




5వ పేజీలో...

# ఏరియాలో విస్తృతంగా పర్యటించిన సీఎండి

రుద్రంపూర్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ విస్తృతంగా పర్యటించారు.ముందుగా ముఖ్య అతిథులు, విశిష్ట అతిధులకు జిఎం శాలెంరాజు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ ఆపరేషన్స్ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలో నూతనంగా అనుమతులు వచ్చిన వి.కే ఓసి

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆరంభ శూరత్వం

(మొదటి పేజీ తరువాయి..)

గతంలో 10 ఏళ్ళు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ చిన్న ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన మైకుల మోత,నేతల ఉపన్యాసాలు ఆపార్టీ జండాల రెపరేపల నడుమ అట్టహాసంగా సాగించేవారని...మంచి పథకాలు అమలు చేసి కూడా జనంలో ప్రచారం చేసుకోలేక పోతున్నామని కాంగ్రెస్ సీనియర్ నేతలు తప్పుబడుతున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డ బియ్యం మధ్యదళారులకు జేబులు నింపేవని..... సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద పేదలు బారులు తీరిన తమ నేతలు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.జిల్లాలో 748 రేషన్ షాపుల ద్వారా 4.10 లక్షల రేషన్ కార్డుల ద్వారా 11.48 లక్షల మంది కార్డు లబ్దిదారులకు కడుపు నింపనుంది.7 వేళ 375 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని నెలల పంపిణీ చేయనున్నారు. అలాగే సివిల్ సప్లై ఉన్నతాధి కారులు సైతం మంగళ వారం నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ ఈపథకం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులు కోరిన ప్పటికీ ఉమ్మడి జిల్లాలో ఎవ్వరూ పట్టించుకోలేదు. ఖమ్మం జిల్లాలో వైరా,సత్తుపల్లి నియోజకవర్గల్లో ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పాల్గొన్నప్పటికి దినినొక మొక్కుబడి కార్యక్రమంగా నిర్వహించారు.సన్న బియ్యం పంపిణీ కోసం సివిల్ సప్లై అధికారులు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రజా పంపిణీ షాపులకు మండల స్థాయి స్టాక్ పాయింట్ ల నుంచి ముందుగానే రవాణా చేశారు.గతంలో రేషన్ షాపుల్లో నిల్వ ఉన్న 15 వేల క్వింటాల దొడ్డు బియ్యం నిల్వలను గుర్తించి వాటి సరఫరాను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ఎంతో గొప్పగా భావించి పంపిణీ చేపట్టింది.జిల్లాలో ముగ్గురు మంత్రులతో పాటు నలుగురు కార్పోరేషన్ చైర్మన్ లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఉండి కూడా పంపిణీ కార్యక్రమం తమకేమీ పట్టనట్లు గా వ్యవహారించడం పట్ల చర్చనీయాంశం అయ్యింది.నేతల మధ్య సఖ్యత లేకపోవడం కాంగ్రెస్ లో ఉండే సహజ గ్రూప్ తగాదాలు వల్ల ఈ కార్యక్రమంలో ఎవ్వరూ హాజరు కాకపోవడం పార్టీ కి అందివచ్చిన ప్రచార అవకాశాన్ని కోల్పోయిం ట్లిందని అధికార పార్టీ సామాన్య కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



## పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన నాను

### మండల సిపిఎం కార్యదర్శి నరేంద్ర

కారేపల్లి ఏప్రిల్ 1(ప్రభాతవార్త);

పేదలపై పెత్తనం చేస్తున్న పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు ఫణంగా పెట్టిన కామ్రేడ్ మాలోత్ నాను ప్రతి కార్యకర్తకు మార్గదర్శకుడని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర కొనియాడారు. మంగళవారం సిపిఎం సీనియర్ నాయకులు, పోడు భూముల పోరాట యోధుడు మాలోతునాను 47వ వర్ధంతి చీమలపాడు లోకార్యదర్శి యనమనగండ్ల రవి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో కే నరేంద్ర మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో . నాను పార్టీ కోసం,ప్రజల కోసం ఉద్యమం ప్రారంభించి 47 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఆ కుటుంబం ఎర్రజెండా పట్టుకుని ముందుకు సాగడం స్ఫూర్తిదాయకమని అన్నారు. నాను నాయక్ త్యాగంతో పార్టీలో అనేకమంది పదవులు అనుభవించి పార్టీలు మారినప్పటికీ మాలోతు నాను ఆశయం ఇప్పటికీ అనుసరణీయమేనని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరపకుండా ప్రజలను ఖీ కులం,మతం,ప్రాంతం ఖీ పేరుతో భావోద్వేగాలను రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. నిరుద్యోగం పెరిగిపోతుందని,రైతు రుణమాఫీ కాలేదని కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయల బ్యాంకులో తీసుకున్న అప్పులను రద్దు చేశారని,ఇందిరమ్మ ఇండ్లు పథకం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని,రైతు భరోసా,గ్యాస్ సబ్సిడీ,ఉచిత కరెంటు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు లబ్దిదారులను సంఖ్య తగ్గించే కుట్ర జరుగుతుందన్నారు., మహిళలకు నెలకు 2500/రూపాయల హామీ మరిచారని, సన్న బియ్యం ఇస్తున్న అని ప్రకటించిన ముఖ్యమంత్రి మిగతా నిత్యవసర సరుకులు ధరలు మండిపోతుంటే వాటిని రేషన్ షాపుల్లో ఎందుకు ఇవ్వరని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి బస్సులు కరువయ్యాయని, ఈ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని,మాలోతు నాను ఆశయం ఈ దేశంలో సోషలిజం,కార్మిక వర్గ అధికారం సాధించవలసి ఉందని దానికై పోరాడటమే కమ్యూనిస్టుల కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర శోభన్ బాబు, బాజుమల్లాయిగూడెం శాఖ కార్యదర్శి వల్లబోయిన కొండలరావు, సీనియర్ నాయకులు మన్యం బ్రహ్మయ్య, వాంకుడోత్ రామకోటి, నాను కుమారులు హనుమ,అరుణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లిలో సీపీఐ(ఎం) నాయకుల అరెస్టు

### నిరంకుశ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ : సీపీఐ(ఎం)

కారేపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన ధర్నా భగ్నం చేయటానికి ప్రభుత్వం కారేపల్లి మండలంలోని సీపీఐ(ఎం) నాయకులను మంగళవారం తెల్లవారుజామునే అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చారు హైదరాబాద్ తరలిపోకుండా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు బానోత్ బన్సీలాల్, తలారి దేవప్రకాష్, ముక్కా సీతారాములు, తేజావత్ చందర్‌లను స్టేషన్‌లో నిర్బందించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్శిటీ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అమ్మకానికి పెట్టిందన్నారు. యూనివర్శిటీ కి చెందిన 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టటాన్ని నిరసిస్తూ విద్యార్ధి సంఘాలు చేస్తున్న పోరాటాని సీపీఐ(ఎం) సంఘీభావం ధర్నా పూనుకొగా దానిని నిరంకుశంగా అణిచివేసే చర్యలను పోలీసులను ఉపయోగించి చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలన అంటూ ప్రజలను నిర్భందాలు పాలు చేస్తుందని విమర్శించారు. నిరంకుశంగా వ్యవహరించిన గత పాలకులు, ప్రజల చేతిలో చావుదెబ్బతిన్నారని, అదే రీతిలే వ్యవహరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి గతం పునరావృత్తం అవుతుందని హెచ్చరించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే అరెస్టు చేయాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు నిర్భంధాలను సీపీఐ(ఎం)నాయకులు కొండెబోయిన ఉమావతి, వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, గాసరి మల్లయ్య, కేసగాని ఉపేందర్, అజ్మీర శోభన్, వల్లభినేని మురళి, యనమగండ్ల రవి, పండుగ కొండయ్య, ఎండీ.ఇస్మాయిల్, కొత్తూరి రామారావు, అన్నవరపు కృష్ణలు ఖండిరచారు.

## కిసాన్ ఖేత్‌లో ఖాజా గౌస్ ..

ఇల్లందుటౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

హైదరాబాద్ గాంధీ భవన్ లో మంగళవారం జరిగిన కిసాన్ ఖేత్ రాష్ట్ర సమావేశంలో కిసాన్ ఖేత్ నేషనల్ కో ఆర్డినేటర్, ఐఎన్టియుసీ సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కిసాన్ ఖేత్ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి, కిసాన్ ఖేత్ నేషనల్ వైస్ చైర్మన్ అఖిలేష్ శుక్ల లు మాట్లాడుతూ కిసాన్ ఖేత్ ఆధ్వర్యంలో ఆన్లైన్ లో లక్ష రైతుల సభ్యత్వాలు చేయాలని సూచించారు. అదేవిదంగా రైతుల సమస్యలు తీసుకోని వాటిని సైతం సభ్యత్వాలతో పాటుగా పొందుపరచాలని కోరారు. జిల్లాలను బట్టి రైతుల సభ్యత్వాలను నిర్ణయించడం



జరిగిందన్నారు. ముందుగా రైతుల సభ్యత్వాలకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరిం చారు. అనంతరం యండి ఖాజా గౌస్ మోహినుద్దీన్ టిపిసిసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కిసాన్ ఖేత్ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి, కిసాన్ ఖేత్ నేషనల్ వైస్ చైర్మన్ అఖిలేష్ శుక్లలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సద్గురు ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభం

కారేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

శ్రీ సద్గురు ఫౌండేషన్, పెద్దముత్తల్లి సత్సంగం ఆధ్వర్యంలో కారేపల్లి లోని బస్టాండ్ సెంటర్లో మంగళవారం ప్రారంభించారు. సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వీరభద్రం ఆదేశాల మేరకు కారేపల్లిలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సంస్థ ప్రధాన కార్యదర్శి కొప్పురావూరి భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురుభక్తులు కావాలని, గురు బోధనలతో జీవన విధానం మెరుగుగా సాగుతుందన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు



మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరపు సాయి భరత్, ఎర్ర నరసింహారావు, చిన్ని శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేశ్వ రరావు, ఆమంచి బిక్షపతి, చౌడవరపు రమేష్, వడ్డే సాయికిరణ్, సురేష్ బూబ్, మైలవరపు లావణ్య, చౌడవరపు కవిత, ఒరుగంటి మాధవిలత, మంజుల బూబ్, ఊర్మిళ బూబ్, కొమ్ము లలిత పాల్గొన్నారు.

## గ్రూప్1,2,3,4 లో సత్తా చాటిన రత్నేశ్వర నాయుడు

కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాత వార్త :

కామేపల్లి మండలం గోవింద్రాల బంజరకు చెందిన గంగారపు సత్యనారాయణ జ్యోతిర్మయి దంపతుల చిన్న కుమారుడు రత్నేశ్వర నాయు డు గ్రూప్1లో రాష్ట్రస్థాయిలో 277వ,ర్యాంక్, జోనల్ స్థాయి లో 120వ ర్యాంక్ సాధించాడు.ఇటీవల విడుదలైన తెలం గాణ గ్రూప్స్ ఫలితాల్లో గ్రూప్1, 2, 3, 4 ఫలితాల్లో సత్తాచాటాడు.తమ తండ్రి స్థాపించిన పాఠశాలలోనే తన సోదరుడు సాయికృష్ణమనా యుడుతో కలిసి రత్నేశ్వరనా యుడు 1 నుంచి 7వ తరగతి వరకు చదివాడు.ఎస్ఎఫ్ఎస్ స్కూల్లో 10వ,తరగతి వరకు చదివారు.ఇంటర్ సి.వి. రామన్, డిగ్రీ శ్రీచైతన్య హైదరాబాద్ లో చదివాడు. ప్రస్తుతం రత్నేశ్వరనాయుడు ఖమ్మంలోని కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం వచ్చినా వెళ్లలేదు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కారేపల్లి ఏప్రిల్ 1(ప్రభాతవార్త



సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ సమీపంలో గల కోట మైసమ్మ తల్లి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్స వాల కార్యక్రమం రెండవ రోజు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఆలయ పూజారి కైలాస శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న పవిత్రోత్స వాలకు తరలివచ్చిన ప్రజలకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. సేవా దృక్పథంతో నడుచుకుంటూ ముందుకు సాగడంతో పాటు తనకున్న దానిలో ఇతరులకు సహాయపడటం అలవర్చుకోవాలన్నారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో , కార్యక్రమం కన్వీనర్ తాటిపల్లి సుబ్బారావు మరియు వ్యాయసాని జనార్దన్ రావు, యెలుగూరి మధుబాబు, గందే సురేష్ ,పుల్లూరు సతీష్, సైఫా రాజశేఖర్, చందా చక్రధర్ మరియు ఇల్లందు వాసవి క్లబ్ ప్రతినిధులు భోనగిరి రవికిరణ్, కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు లు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.అమ్మవారి భక్తులందరూ మూడు రోజుల కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు అన్న ప్రసాదం స్వీకరించవలసిందిగా నిర్వాహకులు పేర్కొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సమిధన్ ముఖ్య కార్యకర్తల మీటింగ్‌లో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం

**కరకగూడెం, ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సమిధన్ ముఖ్య కార్యకర్తల మీటింగ్ లో పాల్గొని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , సభని ఉద్దేశించి మాట్లాడుతూ నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు .భారతదేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్మూలించే విధంగా తీసుకుంటున్న విధానాన్ని ఖండిస్తున్నామని బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య వర్గాల మధ్య విభేదాలు రేపుతూ భారతదేశ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమంలోమండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ,మాజీ సర్పంచ్ పోలెబోయిన తిరుపతయ్య , మాజీ ఎంపిటిసి బీజా రామనాదం , నియోజకవర్గ యువజన నాయకులు మిట్టపల్లి నితిన్ , మండల కిసాన్



కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు ,మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్ , మండల నాయకులు ఎర్ర సురేష్ , జలగం కృష్ణ, సీనియర్ నాయకులు ఏట్టి నరసయ్య , మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇచ్చిన పట్టాలు పేదలకు పంచాలి

### - అక్రమ అరెస్టులతో ఉద్యమాల ఆపలేరు

### - సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము

**చింతకాని.. ప్రభాత వార్త ఏప్రిల్ 1 :**

హైదరాబాద్ నగరంలో నిరుపేదలకి ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలి ఇచ్చినటువంటి భూములను ఆక్రమించి రామోజీ ఫిలిం సిటీ ఏర్పాటుచేసిన అతను కుటుంబీకులపై కేసు నమోదు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. చలో హైదరాబాద్ బయలుదేరిన సిపిఎం కార్యకర్తల నాయకులను ముందస్తుగా పోలీస్ అరెస్టు చేసినా సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ పిలుపుమేరకు నిరుపేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలను వారికే కేటాయించి అక్రమంగా ఆక్రమించి నిరుపేదలను బెదిరించి రామోజీ ఫిలిం సిటీ నిర్మించిన స్థలాలను వెంటనే పేదలకు పంచాలని హైదరాబాద్ వెళుతున్న సిపిఎం కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడం వల్ల ఉద్యమాలు ఆపలేరని హెచ్చరించారు.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక తీరిగా అధికారంలోకి వచ్చినప్పుడు మరొక తీరిక మారడం సరికాదన్నారు గతంలో ధర్నా చదువుకున్న ఎత్తివేసి గేట్లు పెట్టినటువంటి



ఘటనలో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి కూడా ధర్నాలో పాల్గొని ధర్నా చౌక్ లో ఏర్పాటు చేయాలని పోరాడిన వ్యక్తినని అలాంటి ముఖ్యమంత్రి కి తెలియదా ధర్నా చౌక్ ను ఏర్పాటు చేయాలని అని తెలిపారు కేంద్ర ప్రభుత్వం రైతులపై లాఠీచార్జిలను వ్యతిరేకిస్తూ రైతులు గిట్టుబాటు ధరలు అడిగినందుకు రైతులకు న్యాయం చేయాలని అడిగినందుకు వారిపై లాఠీచార్జి చేయడం బిజెపి ప్రభుత్వానికి తగదన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు బల్లి వీరయ్య గడ్డం రమణ దేశ బోయిన ఉపేందర్ గడ్డం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల హామీలను విస్మరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై మంగళవారం కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేసి వెంటనే జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఈ సందర్భంగా విమర్శించారు.

## ఈ నెల 14వ తేదీ వరకు గడువు పొడిగింపు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**

రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ కార్పోరేషన్ కింద యువతీ యువకులు స్వయం ఉపాధి కోసం ధరఖాస్తులు చేసుకునేందుకు గడువు తేదీని ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఏప్రిల్ 5వ తేదీ వరకు చివరి తేదీ ఉండేదని, ఇప్పుడు 14వ తేదీ వరకు గడువు పెంచారని, మీసేవా కేంద్రాల్లో ధరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. రేషన్ కార్డు లేని వారు ఇన్‌కం ట్యాక్సు సర్టిఫికెట్లు జత చేయవచ్చని, ధరఖాస్తు చేసిన హార్డు కాపీలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## ఆరు గ్యారెంటీల అమలు తక్షణమే అమలు చేయాలి

**బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు గోపి రెడ్డి రమణ రెడ్డి ఆధ్వర్యంలో వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వ్చన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పై కేసు నమోదు చేయాలని బూర్గం పహాడ్ ఎస్సై రాజేష్ మంగళవారం ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు, 100రోజులలో 6 గ్యారంటీలలో 13అంశాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారం లో కి 16నెలలు అయినా గ్యారెంటీ అమలు చేయలేక చేతులేత్తే స్తున్న వైనం మనమంతా చూస్తూనే ఉన్నామని అన్నారు.ఆనాడు ఆరు గ్యారంటీలు 100 రోజులలో అమలు చేస్తామని, ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతకాలతో కూడిన గ్యారెంటీకార్డులను ప్రజలకు ఎరగా వేసి ఓట్లను వేయించుకున్నారని అన్నారు. హామీలు అమలు కాకపోగా రైతులు, సామాన్య ప్రజలను అష్ట కష్టలు పెడుతున్నారు ఆరు గ్యారెంటీలను 100రోజులు లో అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసినందుకు గాను వారి పై కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమం లో బిఆర్ టి యు యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, నాయకులు సాధిక్ పాషా, బొల్లు సాంబ శివరావు, గంగపురి చంద్రశేఖర్, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొన కం శ్రీను, వలదాసు సాలయ్య,కె వి రమణ,కర్రి నాగేశ్వరావు,రంజిత్, బానోతు శ్రీను, బెజ్జంకి కనక చారి,సీతారామ్ నాయక్,చెక్క నర్సింహా రావు కోట జయ రాజు, తగిరస దుర్గ,భూక్యా కృష్ణ, షైక్ బీకారి సై యదు కరీం, వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాస్తూ రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**బోనకల్, ప్రభాతవార్త:**



ప్రమాదవశాస్త్రి రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున బోనకల్ రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జిఆర్పిఎఫ్ ఎస్ఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.... బోనకల్ రైల్వే స్టేషన్ పరిధిలో రెండో నెంబర్ ప్లాట్ఫారం చివరి భాగమున మధిర వైపు వెళుతున్న ఎగువ లైన్ ట్రాక్ కిలోమీటర్ నెంబర్ 512 వద్ద గుర్తుతెలియని పురుషుడు (35) రైలు పట్టాలు దాటుతూ ప్రమాదవశాస్తు సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో మరణించాడు. మృతిని ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలు, చామన చాయ, కోల ముఖము, నల్లని వెంట్రుకలు, నల్లని గడ్డను కుడి ఛాతిపై పుట్టుమచ్చ కలదని తెలిపారు. మృతునికి సంబంధించిన అడ్రస్సు ఎలాంటి ఆధారాలు లభించలేదని అన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించుటకు అన్నం సేవా ట్రస్ట్ అధినేత అన్నం శ్రీనివాసరావుకు సమాచారం ఇవ్వగా వారి బృందంతో వాహనం తీసుకొని ప్రమాద స్థలముకు వచ్చి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు ఆయన తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించినచో ఈ క్రింది నెంబర్లకు 9848114202, 8712658589 నంబర్లకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూపులు



**కల్లూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం కల్లూరు మండల రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుకుంటున్నారు. కల్లాల్లో దాన్యం ఆరబోసి ఎదురుచూస్తున్న రైతుల వద్దకు దళారులు గ్రామాల్లోకి వెళ్లి తక్కువ ధరకు కొనుగోలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. కల్లూరు మండలం పుల్లయ్య బంజర శివాలయ ఆవరణలో వేలాది బస్తాలు వరి ధాన్యం రైతులు ఆరబోసి అమ్ముకునేందుకు సిద్ధం చేశారు. ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు.

## సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదప్రజలకు పోష్టకాహారం అందించాలని ఉద్దేశంతో మంగళవారం నుంచి ప్రతి ఒక్క రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఇది పేద ప్రజల ప్రభుత్వం అని మరో మారు నిరూపించారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయవద్దని విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సెంట్రల్ యూనివర్సిటీ వద్ద విద్యార్థి సంఘాలు చేస్తున్న ధర్నాకు సిపిఎం మద్దతు తెలపడంతో భద్రాచలం పట్టణంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు సంద్ర భూపేంద్ర, కొప్పుల రవీంద్రనాథ్ లను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ .. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రశ్నిస్తున్న వారిని, నిలదీస్తున్న వారిపై నిర్బంధాలను ప్రయోగించటం ఏమిటని,అక్రమ అరెస్టులు చేయడమే ప్రజా పాలన అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులు నిర్బంధాలు ప్రయోగించడం ద్వారా ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని ఆయన అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ

**-ప్రజలకు గ్యారంటీల హామీ ఇచ్చి మాట తప్పిన సీఎం,డి.సీఎంలపై కేసు నమోదు చేయాలి**

**-బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు పిసిసి ప్రెసిడెంట్‌గా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆనాడు సీఎల్పీ లీడర్‌గా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ్యారంటీ కార్డుల మీద సంతకాలు పెట్టి ప్రజలకు పంచి వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చి 15 నెలల గడుస్తున్నా హామీల అమలు చేయడంలో విఫలమయ్యారని, ప్రజల్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై కేసు నమోదు చేయాలని భద్రాచలం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, గుంజ ఏడుకొండలు, పార్టీ నాయకులు కాపుల సూరిబాబు, తాండ్ర ప్రసాద్, యువజన నాయకులు కీసరి యువరాజు, కొల్లిపాక శివ, సోషల్ మీడియా నాయకులు ఇమంది నాగేశ్వరరావు, రావూరి రవి కిరణ్, నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ఏలూరు ప్రియాంక తదితరులు ఉన్నారు.

## రేషన్‌షాపుల్లో ప్రారంభమైన సన్నబియ్యం పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రదేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం దుమ్ముగూడెం మండలంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభమైంది. మండలంలోని మొత్తం 24 రేషన్‌షాపుల్లో పలువురు అధికారులు ప్రారంభించి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. సన్నబియ్యం పంపిణీ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు నిత్యవసరాలు అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సామాజిక సేవలో మేము సైతం అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో గల చర్ల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్లలో 2002 -2004 సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ అండ్ బైపిసి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల బృందం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో గల పిరాయి గూడెం గ్రామంలోని అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు తమ వంతు సామాజిక బాధ్యతగా నిత్యవసరాలు రూపంలో చిరు సహాయాన్ని అందజేశారు. గ్రామంలో గల అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలైన వారికి ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ మంచి నూనె, కారం, పసుపు, ఉప్పుతో పాటుగా కూరగాయలను కేజీ చొప్పున అందజేశారు. చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడారు. ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని కొనియాడారు. బాధలో ఉన్న వారికి ఓదార్పుగా పూర్వ విద్యార్థులు అందించిన సహాయం మరువలేనిదనిఅన్నారు అన్నారు. పూర్వ విద్యార్థులు చేసిన సహాయాన్ని కొనియాడుతూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ ఆకుల లక్ష్మీపతిరావు, తాజా మాజీ ఉపసర్పంచ్ వాగే ఖాదర్ బాబా, యూత్ నాయకులు తెల్లం హరికృష్ణ, ముక్కెర శ్రీనివాస్, కారం నవీన్, ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల బృందం ప్రతినిధి గోసుల నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలను నెరవేర్చని సీఎం,డి.సీఎంలపై కేసు నమోదు చేయాలి

చర్ల, ప్రభాతవార్త :



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చినా నెరవేర్చని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలపైకేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో.కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల పేరుతో అధికారం లోకి వచ్చి నేటికి 15 నెలలు గడిచిందని, ఆనాటి పీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఆనాటి సీఎల్పీ లీడర్ ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు ఎన్నికలలో గెలిస్తే 6 గ్యారెంటీలలోని 13 అంశాలను అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే అమలు చేస్తామని, కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను సంతకాలు చేసి మరీ ప్రజలకు ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తరువాత హామీల అమలు అదిగో ఇదిగో అని చెప్పుచూ దైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని ఆరోపించారు. పేద ప్రజలను రైతులను, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసినందుకుగాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మీద కేసు నమోదు చేయవలసిందిగా ప్రజల పక్షాన చర్ల బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోదండరామయ్య, పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, దినసరపు భాస్కర్ రెడ్డి, తెల్ల లక్ష్మీనారాయణ, తోటపల్లి మాధవరావు, పంజా రాజు, కాకి అనిల్, తోటమల్ల రవి, తడికల బుల్లెబ్బాయి, వేములవాడ కృష్ణ, సంత పూరి సతీష్, కుంజ చంటి, ఆంబోజి సతీష్, కట్టం కన్నారావు, విజయరావు, గాదంశెట్టి కిషోర్, కుక్క దప్పు సాయి, ఆర్ఎంపీ రాజు, సిద్ధి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొరంపల్లి బంజర సంత వేలం

బూర్గంపహాడ్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ ఆవరణలో నేడు సంత వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి భవాని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శంకర్ అధ్యక్షతన 2025 26 సంవత్సరానికి సంబంధించి పశువుల సంత బందిలదొడ్డి వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు . డివిజనల్ పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఈ పాట నిర్వహిస్తున్నామని తెలిపారు .ఈ వేలం పాటలో పాల్గొనేవారు స్థానికులై ఉండాలని డిపాజిట్ కట్టినవారు మాత్రమే పాట పాడాలని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీకి ఎటువంటి బాకీలు ఉండకూడదని తెలియజేశారు.




## భద్రాద్రి రామయ్యకు 9 వెండి కలశాలు వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు హైదరాబాద్‌లోని సైనిక్‌పురికు చెందిన శ్రీరామశర్మ, సీతామహాలక్ష్మి దంపతులు, సుబ్రహ్మణ్యం, శిరీష దంపతులు రూ.14లక్షల విలువ గల 9 వెండి కలశాలను (ఒక్కో కలశం 300 గ్రాములు) సమర్పించారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ కలశాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లును గావించారు. అదేవిధంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచన అందజేశారు.

## పర్ణశాలలో జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన పర్ణశాల దివ్య క్షేత్రంలో ఈనెల 6వ తారీఖున జరిగే శ్రీరామనవమి తిరు కళ్యాణ మహోత్సవముల గోడ పత్రికలను మంగళవారం దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఆవిష్కరించారు. గోడపత్రికలను పర్ణశాల చుట్టుపక్కల గల గ్రామాల యందు అంటింపజేసి భక్తులందరిని కళ్యాణ మహోత్సవంలో పాల్గొనే విధంగాఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వీరాస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అగ్నిబాధితులకు చిన్నఅరుణాచలం తరుపున వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పిరాయిగూడెంలో అగ్ని ప్రమాదం ద్వారా సర్వం కోల్పోయిన ఐదు కుటుంబాలకు ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం తరుపున బాధితులకు నిత్యవసర వస్తువులు, బట్టలను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు శివనాగస్వామి,చిన్నా అరుణాచలం సేవా విభాగం డైరెక్టర్ ఆర్‌వి.మోహన చారి,చిరంజీవి, భార్గవ్ కృష్ణ నవీన్ రెడ్డి, అర్చకులు శ్రీవత్సవ పాల్గొన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఏదైనా విపత్తు జరిగితే సహాయం నిమిత్తం చిన్న అరుణాచలాన్ని సంప్రదించినట్లయితే తోచిన సహాయం అందించడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని, ఫోన్ నెంబర్ 8074582194ను సంప్రదించాలని సేవా విభాగం డైరెక్టర్ ఆర్.వి. మోహన చారి తెలిపారు.

## బకాయి నిధులను చెల్లించాలి

సారపాక, ప్రభాతవార్త :



భవన నిర్మాణ కార్మిక సంఘం పెయింటర్స్ యూనియన్ సమావేశం బూర్గంపాడు మండలం సారపాక సుందరయ్య నగరం సిఐటియు కార్యాలయంలో శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు, సిఐటియు మండల బాధ్యులు పాండవుల రామనాథం హాజరై మాట్లాడుతూ .. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి కార్మికులకి రావాల్సిన అమౌంట్ పెండింగ్లో ఉన్నాయని, వందల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన వారికి లేబర్ ఇన్సూరెన్స్ బోర్డు నుండి నెలకురూ.10వేలు పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికులకు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, భవననిర్మాణ కార్మికులకు అడ్డా ఏర్పాటు సెంటర్ చేయాలని, రోడ్లు పైనే కార్మికులు ఉండటం వల్ల ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అప్పారావు, కోశాధికారి తోట మల్లయ్య, సిహెచ్ రమణయ్య, నూనె వెంకన్న, బిక్స్, హనుమ, శ్రీను, పెరికిస్వామి, వీరయ్య, ప్రేమ్ చందు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి

- ప్రతిపాదనలో ఉన్న నీటి పథకాలను సత్వరమే పూర్తి చేయాలి
- మంచినీటి సమస్య పరిస్కారానికి నిధుల కొరత లేకండా చూస్తా
- నీటి సమస్యపై ప్రజలు నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**

వేసవి ఎండలు తీవ్రరూపం దాలుస్తున్న పరిస్థితిలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో తాగు నీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చెర్యలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్, పబ్లిక్ హెల్త్, భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్, గ్రిడ్ అధికారులతో మంగళవారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతిపాదనలో ఉన్న మంచినీటి పథకాలు, బోర్లు, పైప్ లైన్లను తక్షణమే పూర్తి చేసి ప్రజలు అందుబాటులోకి తేవాలని, మరమ్మతులకు గురైన బోర్లు, పైప్ లైన్లను, మంచినీటి ట్యాంకులకు తక్షణమే మరమత్తులు చేయాలనీ ఆదేశించారు. ఎక్కడ తాగునీటి సమస్య ఉన్నా అధికారులు స్పందించి పరిస్కారానికి చర్యలు తీసుకోవాలని, తాగునీటి సమస్య పరిస్కారానికి కావాల్సిన నిధులు కేటాయించే విషయంలో తొలి ప్రాధాన్యత ఇస్తానని, ఎన్ని నిధులైనా కేటాయించేందుకు వెనుకాడేది లేదన్నారు. నీటి సమస్య పరిస్కారంకోసం నియోజకవర్గానికి మంజూరైన రూ.1.90కోట్ల నిధులకు సంబందించిన పనులు తక్షణమే ప్రారంభించాలని త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. నీటి పథకాలకు కావాల్సిన నిధుల ప్రతిపాదనలు తక్షణమీ అందించాలని సూచించారు. మంచినీటి సమస్యపై ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందినా అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని, విధులపట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ డ్ ఈ సాయి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్ డీ ఈ శివయ్య, మున్సిపల్ డి ఈ రవి కుమార్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని తక్షణం విరమించుకోవాలని...

- రాఘవ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన



**కొత్తగూడెం, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని తక్షణం విరమించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెంలో భారీ నిరసన ప్రదర్శన చేశారు. కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం దగ్గర దిక్కులు పిక్కటిల్లేలా ప్రభుత్వానికి వినూత్న రీతిలో బీఆర్ఎస్ నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆస్తులు అమ్మడం అప్పులు తేవడం కాంగ్రెస్ ఎజెండా అని, 40 వేల ఎకరాలు అమ్ముతున్నావుగా... సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్నటువంటి 400 ఎకరాలు వదిలిపెట్టు ఓ రేవంత్ రెడ్డి అని హెచ్చరించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలపై ప్రభుత్వం అణిచివేతకు పాల్పడడం సిగ్గుచేటని, హెచ్‌సీయూ భూముల పరిరక్షణకు విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతిస్తుందని,అర్థరాత్రి బుల్డోజర్లను ఏర్పాటు చేసి భూములను చదును చేయడం దుర్మార్గమన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాధావత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మందర్ బండారి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజి ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకేఎస్ నాయకులు కూసాని వీరభద్రం, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోతి, సాగర్, రజాక్, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు బత్తుల మధుచంద్, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ ( సంపు), నవతన్, నాగబాబు, రాజేంద్రప్రసాద్, కన్నె, జానీ, తాండ్ర శ్రీను, కరాటే శ్రీను, వినోద్, పిల్లి కుమార్, బాచి, రేగళ్ల పూర్ణ, బొమ్మిడి రమాకాంత్, బొందుగల శ్రీధర్, దుంపల ఓం ప్రకాష్, ఇక్బాల్, కొయ్యడ శ్రీను, అవునూరి చంద్రయ్య, కాజా, షరీఫ్, మహిళా నాయకురాలు మంజుల, సింధు తపస్వి, భూక్య వీరన్న, రెడ్డి బ్రదర్స్, శేఖర్, కంచర్ల రామారావు, లచ్చిరాం, వెంకన్న, నక్క మధు, శ్రీను, సురేష్, పొదిలి చిన్న, మరియు నవభారత్ ఆనంద్, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం కీలకం

- ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్నబియ్యం పథకం
- సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభంఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**చుంచుపల్లి, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**

మండల పరిధిలోని విద్యానగర్ పంచాయతీ రాంనగర్ రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో సన్న బియ్యం పంపిణీ పథకం కీలకంగా మారుతుందని, పేద కుటుంబాల ఆకలిని తీర్చే ఈ పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని ఆయన అంటూ, ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సివిల్ సప్లై అధికారి రుక్మిణీదేవి, డిఎం త్రినాధ్,తాసిల్దార్ పి.కృష్ణ , గిర్ధవర్ మంగ్య , సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, భాగం మహేశ్వరరావు , వేలాద్రి , రామారావు ఎండి షరీఫ్, ఎస్కే.యాకూబ్, ఎండి యాసిన్, నరేష్, ఎండి అమీర్, ఎండి ఖాజా పాషా, చల్ల వేణు , రేషన్ డీలర్లు , స్థానికులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా వ్యవసాయశాఖ అధికారి



**జూలూరుపాడు, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వినోబా నగర్ గ్రామంలో పొలంలో పండించిన మొక్కజొన్న కంకులు తినడం వల్ల రైతు చనిపోయినాడు అనే విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబు బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం విత్తన కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి బాధ్యత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో సుమారు 100 ఎకరాలలో అదే కంపెనీకి చెందిన విత్తనాలు తో సాగు చేశామని రైతులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి తెలిపారు. పరామర్శించిన వారిలో ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ నల్లమల వెంకటేశ్వరరావు మండల వ్యవసాయ శాఖ అధికారి గడ్డం దీపక్ ఆనంద్ తదితరులు ఉన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# దళిత బిడ్డకు సీఎంవోగా పదవి ఇవ్వడం హర్షణీయం

**కొత్తగూడెం, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**



సింగరేణి 136 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటిసారిగా దళిత బిడ్డకు సింగరేణి వైద్య శాఖ మండలిలో ముఖ్య పరిపాలన అధికారిగా డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్‌ను సీఎంవోగా పదోన్నతి కల్పించడం పట్ల సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వాగతిస్తుంది. ఈ మేరకు అసోసియేషన్ గౌరవ సలహాదారులు కురి రాజేశ్వరరావు, అధ్యక్షులు బొంకురి మోహన్, ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గ ప్రసాద్, కేంద్ర కమిటీ నాయకులు అడకారపు చంద్రమోళి,సెంట్రల్ కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్తగూడెం రీజియన్ నాయకులు ఎం మధు కృష్ణ వివిధ ఏరియాల నాయకులు సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటపై కట్టుబడి వైద్య ప్రధాన అధికారి ఎంపికలో సీనియార్టీ సిన్సియారిటీని పరిగణలోకి తీసుకొని డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్‌ని సీఎంవోగా గా ఎంపిక చేయడం వారి పారదర్శకతకు నిదర్శనంగా కొనియాడారు. సింగరేణిలో అన్ని వర్గాల ఉద్యోగులకు సముచితమైన స్థానాలు కల్పించడంలో సింగరేణి సి ఎం డీ బలరాం ముందు వరసలో ఉంటారని తెలియచేశారు. సీఎండీ బలరాం సింగరేణిలో అందరివాడు అని ఉత్పత్తి ఉత్పాదకలో హక్కుల సంక్షేమంలో సింగరేణి ప్రగతిలో ఆయన సంస్కరణలు గొప్పవి ఆయన సారథ్యంలో సంస్థ వైపు దూసుకుపోతుంది అని సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తెలిపారు.

# గ్రామ పంచాయితీ వర్కర్స్‌యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**జూలూరుపాడు, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**



ఈ నెల 5న నారాయణపేటలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు కోరారు. మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ గ్రామపంచాయతీ కార్మికులకు అండగా నిలిచి, వాళ్ల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. పంచాయితీ కార్మికుల పక్షాన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమించిందని, తెలిపారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 5న నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెండవ మహాసభలు నిర్వహించి, గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోబోతుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు అన్ని రకాల సెలవులు అమలు చేయాలని కోరారు. నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా నెల నెలా వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని, కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి ధన్వంతరావు,నాయకులు వినోద్, లచ్మీ హనుమంతరావు , తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ ఫిర్యాదు

**- 420 హామీలు అమలు చేయకపోవడంపై ఫిర్యాదు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు 420 హామీలు ఇచ్చి ఆ హామీలను అమలు చేయకపోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుకాని 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజలను మోసం చేసినందుకుగాను ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు మేడ మోహన్ రావు, రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు సురా



వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, చల్ల జానకి రాములు, మాజీ సర్పంచ్ పాండ్ల అంజన్ రావు, మాజీ ఉపసర్పంచ్ బానోత్ బాలు, రమేష్ నాయక్, యువజన నాయకులు బడికల శ్రావణ్ కుమార్, బాద్షా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంకాయలపాటి బాబురావు, సీనియర్ నాయకులు ఒరుగంటి రాములు, హంజా, టేక్కేర్ల వెంకటన్న, అజ్మీర రమేష్, తిప్పనపల్లి యువజన నాయకులు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణపై ధ్వజమెత్తిన కాంగ్రెస్ పార్టీ

**- గిరిజన సంఘాలతో కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం సరికాదు**

**- మూడో తారీకు అఖిలపక్ష సమావేశంతో రోడ్డు పరిష్కారం**

**- అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలి**

**ఆళ్లపల్లి ఏప్రిల్ 01 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ప్రధాన రహదారి ఊర్లో కెళ్లే సిసి రోడ్డు ఆక్రమించినది ప్రజలందరికీ తెలిసినదే ఈ రోడ్డు అక్రమణ వివిధ నాయకులు ప్రజాసంఘాలు రోజురోజుకు గొడవలతో తీరా గిరిజన సంఘాలు గిరిజ నేతల మధ్య గొడవలకు దారితీసే పరిస్థితి ఏర్పడదని ఇది సి చినుకు చినుకు గాలి వాన లాగా ఒక తుఫాను వలె మారిందని ఇక్కడ ఒకసారి ఆ పులిస్టాప్ పెట్టకపోతే సమస్యలు కాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామనర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల అక్రమ రోడ్డును ఆక్రమించడమే కాకుండా కాంగ్రెస్



పార్టీపై గిరిజన సంఘాలతో చేతులు కలిపి తుడుం దెబ్బ నాయకులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం కాంగ్రెస్ పార్టీ రోడ్డుఅక్రమ దారుణపై ధ్వజమెత్తారు. రోడ్డు ఆక్రమించుకోవడం పెద్ద తప్పు అయితే దాని తోడు పత్రికలలో ప్రకటనలు చేయడం దుర్భష్టకరమని అన్నారు. అక్రమణనకు గురైన రోడ్డు సమస్యను మూడో తారీకు గురువారం మండల కేంద్రంలో ప్రజా సమక్షంలో వాస్తవంగా రోడ్డు ఉన్నదా లేదా అనేది స్థానిక ప్రజలే నిర్ణయించి చెప్పాలని పార్టీలకు అతీతంగా కులమతాల అతీతంగా స్థానిక ప్రజలందరూ హాజరుకావాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగె సమ్మయ్య ముత్తిలింగం మహమ్మద్ అతహర్ శ్రీనివాస్ బుర్ర వెంకన్న కరకపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సొంతింటికల నెరవేర్చండి

**- కోర్టు రోడ్డు, త్రిమాత టెంపుల్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించండి**

**- వీకే ఉపరితల గని సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి**

**- సీఎండీ బలరాంతో భేటీ అయిన ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**

సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సొంతింటి కల నెరవేర్చేవిదంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా సంస్థకు సేవ చేసి పదవి విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను పూర్తిస్థాయిలో కేటాయించి గృహవసతి కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సంస్థ ప్రధాల కార్యాలయంలో మంగళవారం సిఎండితో సమావేశమై కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాలు, కోల్ బెల్ట్ ప్రాంతాల సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లారు. తన ప్రతిపాదనలను లేఖల రూపంలో అధికారికి అందించారు. మూడుగంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు నిలువ నీడలేని పరిస్థితులు నెలకొంటున్నాయని, కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేస్తామని గతంలో ఐటీయూసీతో జరిగిన ఒప్పందాన్ని సిఎండి చేశామన్నారు. కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం వారు నివసిస్తున్న క్వార్టర్లను వారికి కేటాయించి యాజమాన్య హక్కు కల్పించాలని కోరామని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం ఉన్న రోడ్డు బొగ్గు లారీల రాకపోకల వాళ్ళ పూర్తిగా శిధిలమైందని, తరచు ప్రమాదాలు చోటుచుకుంటున్నందున ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి, డివైడర్తోపాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు



చేయాలనీ అదేవిధంగా బస్టాండు సెంటర్ నుంచి త్రిమాత టెంపుల్ వరకు ఉన్న రోడ్డును కూడా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేసే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో 17 కమ్యూనిటీ హాళ్ల నిర్మించేందుకు ప్రతిపాదించామని అందుకు కావాల్సిన స్థలాలని యాజమాన్యం కేటాయించాలని, కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో వున్నా కమ్యూనిటీ హాళ్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనీ కోరామన్నారు. ఎంజి రోడ్డులోని సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సును ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలనీ, ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా సంస్థ ఆధ్వర్యంలో మల్టిప్లెక్సు నిర్మాణం చేపట్టాలని కోరామన్నారు. త్వరలో ప్రారంభం కానున్న వికె ఉపరితల గని నిర్వహణను సంగరేణి యాజమాన్యమే చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రేవేటు సంస్థలకు అప్పగిస్తే అడ్డుకుంటామని సిఎండికి తెలిపామన్నారు. తమ ప్రతిపాదనలపై సిఎండి సానుకూలంగా స్పందించారని, త్వరలో వీటి అమలుకు యాజమాన్యం చర్యలు చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రాజ్ కుమార్, నాయకులు కె సారయ్య, వట్టికొండ మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి, సందెబోయిన శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు రాధాకృష్ణ, రాజేశ్వర్ రావు, సూర్యనారాయణ తదితరులు వున్నారు.




## సన్న బియ్యం పేదప్రజలకు వరం

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**



పేదప్రజలకు ఒక వరం అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురంలో తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణి పథకాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఎన్నికల ఆరు గ్యారంటీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చౌక దుకాణాలలో గతంలో పంపిణి చేస్తున్న దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను ఒక్కోటిగా నెరవేరుస్తున్నదని కొత్వాల అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడానికి కసరత్తు జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని అన్నారు. రాష్ట్ర ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ సుంకర శ్రీనివాసులు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నళిని, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ ఆడెపు చిన్న వెంకట్రామయ్య, మాజీ సర్పంచ్ అజ్మీరా జగదీష్, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, పైడిపల్లి మహేష్, వెంకటేశ్వర్లు, సామా వెంకట్ రెడ్డి, మల్లం వెంకన్న, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఇస్లావత్ లాలు, ఉండేటి శాంతివర్ధన్, షేక్ షఫి, పాకలపాటి రోశయ్య చౌదరి, వాంకుడోత్ చిన్న వీరు, బానోత్ సక్రు, గుగులోత్ భద్రి, బానోత్ లీల, జక్కుల యలమంచమ్మా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, బట్టీ విక్రమార్కలపై ఠాణాలో ఫిర్యాదు

**ఆళ్లపల్లి ఏప్రిల్ 01 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మరియు కేంద్ర పార్టీ పిలుపుమేరకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలపై 15 నెలలు గడుస్తున్న ఇచ్చిన మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేశామని బీఆర్ఎస్ అధ్యక్షులు పాయం నర్సింహారావు మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అమలుగానిఆరు గ్యారెంటీ కార్డుల మీద సంతకాలు పెట్టి ప్రజలకు వంద రోజులలో హామీలు నెరవేరుస్తామని హామీలు ఇచ్చి కూడా 15 నెలలు పూర్తి అవుతున్న అమలు చేయడంలో విఫలమయ్యారని ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లపై బీఆర్ఎస్ పార్టీ నాయకులుస్థానిక ఠాణాలో ఎస్ఐ రతీష్ కు ఫిర్యాదు చేశామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాబా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు ఊకే భద్రం గుమ్మడి నరసింహారావు నరేడ్ల ప్రవీణ్ ఆదాం గోగ్గల రామయ్య కొమరం శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## - అక్రమ అరెస్టుల తో పోరాటాలను ఆపలేరు: సిపిఎం

**బోనకల్, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ పరిపాలనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తే నాయకులను గృహనిర్బంధాలు చేయటం ఏమిటని తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని గగ్గోలు పెట్టిన నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మీరు చేస్తున్న అక్రమ అరెస్టులు చేయటం ప్రజాస్వామ్యం అవుతుందా అని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం వేయడం ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ భూములను ప్రజల అవసరం కోసం వినియోగించాలని పెట్టుబడిదారులకు కట్టబెట్టడం, కారు చౌకగా అమ్మకానికి పెట్టడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించే పార్టీల నాయకులను గృహనిర్బంధం చేయాలని ఏ రాజ్యాంగంలో ఉందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన పనిని రేవంత్ రెడ్డి చేస్తూ ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడటం చాలా బాధాకరమన్నారు. ప్రజల తరపున పోరాటాలు చేస్తున్న సిపిఎం నాయకులను అర్ధరాత్రి ఇళ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం




చేశారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమ అరెస్టులు జరిగితే సిపిఎం ప్రత్యక్ష ప్రజా ఆందోళనకు దిగుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్ముకోవటాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్బంధాల ద్వారా ప్రజా ఉద్యమాలను ఆపలేరనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించాలని ఆయన హితవు పలికారు. ఇల్లు లేని పేద ప్రజలకు భూము పంచకుండా పెట్టుబడిదారులకు కట్టబెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిర్బంధాల వలన ప్రజా ఉద్యమాలు పెరుగుతాయ తప్ప ఆగవాని ఆయన స్పష్టం చేశారు. ఇది చరిత్ర చెబుతున్న సత్యం అన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు సిపిఎం మండల కమిటీ సభ్యులు గుగులోత్ నరష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి నివాళులర్పించిన మాజీ జడ్పిటిసి

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో రంజాన్ పండగ రోజున ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన తండ్రి కొడుకుల మృతదేహాలకు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ.... రంజాన్ పండుగ అంటే ముస్లిమ్స్ కు ఎంతో పవిత్రమైన పర్వదినం అని అలాంటి పర్వదినం రోజున ఒకే కుటుంబంలో తండ్రి పటాన్ యూసుఫ్ ఖాన్ మరియు కొడుకు పఠాన్ కరిముల్లా ఖాన్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందటం ఆ కుటుంబానికి తీరనిలోటని ఒకే కుటుంబంలో ఒకేసారి ఇద్దరు చనిపోతే ఆ కుటుంబంలో ఎంత విషాదం ఉంటుంధో ఆ బాధను ఎవరు తీర్చలేరని , చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు. బోనకల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గుగులోతు రమేష్. మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్యసూక్త హోమం పూజలు

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మన్యసూక్త హోమంపూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రాత:కాల అర్చనలు, అనుష్టానములు, మండపారాధనలను నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. 5.30గంటల నుంచి అశ్వవాహనంపై స్వామివారు ఉభయ దేవరులై అలివేలుమంగ, పద్మావతి సమేతుడై గిరిప్రదక్షణ గావించారు. రాత్రి 7.30గంటలకు సామూహిక సౌభాగ్యలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఈ వ్రత కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆచరించారు. అనంతరం స్వామివారి గిరిప్రదక్షణ కార్యక్రమంలో వేంకటేశ్వర కోలాట బృందం వారు కోలాటం ఆడారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ఉప ప్రధాన అర్చకుడు ఉప్పల మురళీమోహన్‌శర్మ, అర్చకుడు రాజీవ్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉగాది పండుగ కానుకగా తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఎర్రుపాలెం, రేమిడిచర్ల, జమలాపురం గ్రామాల్లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ పథకం ద్వారా రాష్ట్రంలోని 80శాతం మందికిపైగా పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. దేశంలోనే సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదేళ్లలో పీడీఎఫ్ బియ్యాన్ని మిల్లర్లు రీసైకిలింగ్ చేసి కోట్లరూపాయలు సంపాదించారని వాటికి చెక్ పెట్టడానికే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద వారి కడుపు నింపాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. సన్నంబియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటికీ ఉంటుందని, ప్రజల గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిరస్థాయిగా నిల్చిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, నాయకులు అనుమోలు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం...

## - సన్న బియ్యం పంపిణీలో తహసీల్దార్

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 1 :**



నిరుపేదలకు సన్న బియ్యం అందించడం వరము లాంటిదని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తెలిపారు మండల పరిధిలో పాతర్లపాడు, చిన్న మండవ, రేపల్లెవాడ. గ్రామంలో..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమనీ ప్రారంభించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు...దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. ఖమ్మం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ గౌడ్ ,కన్నెబోయిన గోపి, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, పార్టీ మండల మహిళా అద్యక్షురాలు తోటకూరి ప్రగతి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ , కూరపాటి కిషోర్, కిలారు మనోహర్ బాబు , మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ పాషా, నాయకులు చాట్ల చంద్రం, తడికమల్ల రమేష్, మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా శేషగిరి, కొత్తపల్లి బసవయ్య, వెంకట్రాములు,శ్రీను లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అలరించిన భక్తి రంజని

**మధిర ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో ఉన్న ఆవరణలో ఉన్న కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న భక్తి గీతాలాపన పోటీల కార్యక్రమం ఆహుతులను అలరించింది.సుమిత్ర యూత్ అసోసియేషన్ మధిర నిర్వహణలో శ్రీ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సుమిత్రయుత్ అసోసియేషన్ కళాకారులు నిర్వహించిన భక్తి పాటలు ప్రేక్షకులను ఆనంద సాగరంలో ముంచెత్తాయి. కళాకారులు రంజాన్ బి,అనీఫ్, వెంకట్ జానీ బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు. మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,ప్రముఖ వైద్యులు ఏ. కొండలరావు, మధిర బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, చావా వేణు, కళాకారులు బొల్లెద్దు రాజేందర్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

**మధిర ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



పేదింటి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం చారిత్రాత్మక మైనదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉగాది పర్వదినం నుండి ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మండల పరిధిలోని సిద్ధినేనిగూడెం గ్రామంలో మంగళవారం రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ డీలర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి హాజరైన సూరంశెట్టి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. గతంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కాలంలో పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను ఇందిరమ్మ అభయహస్తం కింద పంపిణీ చేసే వారమని ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని త్వరలోనే అమలు చేయనున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్నబియాన్ని ప్రతి లబ్ధిదారుడు తన కుటుంబ అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలని, అక్రమార్గాల ద్వారా రేషన్ బియ్యం తరలిపోవడాన్ని నిలువురించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పర్యవేక్షణ నిర్వహించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు సూరం శెట్టి నాగభూషణం మాజీ సర్పంచ్ లు వేమిరెడ్డి నాగిరెడ్డి, పులి బండ్ల చిట్టిబాబు మాజీ సొసైటీ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి రేషన్ డీలర్ ఏడుకొండల అప్పారావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుడుంబా గుప్పు.. పల్లెకు ముప్పు

**- గ్రామాల్లో విచ్చలవిడిగా నాటుసారా తయారీ**

**- ఏరులై పారుతున్న నాటుసారా**

సారా బట్టీల నిర్వాహకులపై నామమాత్రపు కేసులు.సారా.. తయారీ, అమ్మకం నిషేధం,అయినా సా(రా)..రాజ్యంలో ఇవేవి పట్టవు. యథేచ్ఛగా సారా తయారీ.. అమ్మకం జరుగుతున్నాయి. పోలీసుల దాడులు.. కేసులు లెక్క చేయడంలేదు. అధిక ధరలతో ప్రభుత్వ మద్యాన్ని కొని మందుబాబులు తాగలేక పోతున్నారు. ఇదే అవకాశంగా నాటు సారాకు రెక్కలొచ్చాయి. గతంలో ఎక్కడో మారుమూల రహస్యంగా ఎప్పుడో ఒకసారి బట్టీలను ఏర్పాటు చేసి నాటుసారా కాసేవారు. అయితే ప్రస్తుతం సారాకు డిమాండ్ అధికంగా ఉండటంతో తయారీ కేంద్రాలకు పలు గ్రామాలు అడ్డాగా మారాయి. కొన్ని గ్రామాల్లో అయితే పదుల పైగా కేంద్రాలు ఉన్నాయంటే తయారీ ఏ స్థాయిలో జరుగుతుందో తెలుసుకోవచ్చు. కొన్ని గ్రామాల్లో సారా తయారీ ఓ కుటీర పరిశ్రమగా మారింది. ఉపాధితోపాటు రూ.లక్షలు తెచ్చిపెడుతుండటంతో ఎక్కువమంది దీని తయారీవైపు వెళ్తున్నారు. తయారీదారులకు అధికార పార్టీ నేతల అండదండలు పుష్కలంగా ఉండటంతో పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు తూతూమంత్రంగా దాడులు, కేసులకు పరిమితమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. సారాతో.. తయారీదారులు, వారికి అండగా ఉంటోన్న అధికార పార్టీ నేతలు, అడ్డుకోవాల్సిన అధికారులు రూ.లక్షలు సంపాదిస్తుండగా.. తాగిన వారు రోగాల బారిన పడుతున్నారు.

**కరకగూడెం,ప్రభాతవార్త:**

మద్యం ధరలు మండిపోతున్నాయి. చచ్చీచెడీ పనులు చేసి సంపాదించిన మొత్తం మందుకు వెచ్చించినా నాణ్యమైన మద్యం లభించడంలేదని.. మందుబాబులు కాపుసారా వైపు మళ్ళారు. ఇదే అవకాశంగా మండలంలోని పలు గ్రామాల్లో నాటుసారా కుటీర పరిశ్రమలా విరాజిల్లుతోంది. తక్కువ పెట్టుబడి.. కొంచెం రిస్క్.. ఎక్కువ లాభాలు ఉండటంతో ఎక్కువ




మంది నాటు సారా తయారీ వైపు మొగ్గుచూపుతున్నారు. పనులు లేక కొందరు.. ఉన్నా చాలీచాలనీ కూలీలు వస్తుండటంతో మరికొందరు.. సారా తయారీ, రవాణా, అమ్మకం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసులు, ఎక్సైంజ్ అధికారుల నుంచి ఇబ్బందులు తలెత్తకుండా అధికార పార్టీ నేతలకు అడిగినంత ఇస్తున్నారు అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పోలీసులు,ఎక్సైంజ్ అధికారులు తూతూమంత్రంగా దాడులు,నామమాత్రపు కేసులతో సరిపెడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో సారా తయారు చేస్తున్న ఫిర్యాదులు వస్తున్నా వారికి అధికార పార్టీ అండ ఉండటంతో అధికారులు దాడులు చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు. మరికొందరు అధికారులు ఇదే అవకాశంగా తయారీదారుల నుంచి ముడుపులు తీసుకుంటూ ఉదాశీనంగా ఉంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా నాటుసారా తయారీ, అమ్మకం చేస్తూ పట్టుబడితే అధికార పార్టీ నేతలు సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి విడిపించే వరకు ఊరుకోవడంలేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

**- ప్యాకిట్లు కాదు.. బాటిళ్లలో**

నాటుసారా గతంలో ప్యాకిట్లలో ఉత్పత్తి చేసేవారు. అయితే రవాణా కష్టంగా ఉందని తయారీదారులు రూటుమార్చి కొత్తతరహాలో వాటర్ బాటిల్లో నింపేసి గుట్టుగా తరలించేస్తున్నారు. సారాను లీటర్, అర లీటర్ బాటిళ్లలో తరలిస్తున్నారు. పెద్దమొత్తంలో ఆర్డర్లు వచ్చినప్పుడు సారాను 20 లీటర్ల వాటర్ క్యాన్లలో నింపి గుట్టుగా రావాణా చేస్తున్నారు. ఇలా వేలాది లీటర్ల నాటుసారా మండలవ్యాప్తంగా ఎక్కడకి కావాలంటే అక్కడకు తరలిపోతోంది.



**- నాటుగా కాదు.. నీటుగా**

గతంలో ఊరి వెలుపల తోపుల్లో, పొలాల్లో రహస్యంగా కాపు సారా కాసేవారు. ఇందుకు కుండలు, కట్టెలను వినియోగించేవారు. పాత విధానాలకు స్వస్తి చెప్పి సాంకేతికతను వినియోగిస్తున్నారు. కట్టెలకు బదులు గ్యాస్ సిలిండర్ను, మట్టి కుండల స్థానంలో మెటల్ పాత్రలను వినియోగిస్తున్నారు. గ్యాస్ వినియోగించడంతో తక్కువ సమయంలో, ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి చేస్తున్నారు. ఏదైనా శుభ, అశుభకార్యక్రమం ఉందంటే తయారీదారులకు పండుగే.

**- ప్రాణాలతో చెలగాటం**

సారా తయారీదారులు మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నాటు సారా వల్ల లివర్ తొందరగా పాడైపోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయినా పోతే ప్రజల ప్రాణాలే కదా మాకు వచ్చేవి వస్తున్నాయి కదా. అన్న ధోరణిలో అటు తయారీదారులు.. ఇటు అధికారులు ఉన్నారు. సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలు ఇంకోపని చేయడానికి ఇష్టపడటంలేదు. ఒకరోజు కష్టపడి నాటుసారా తయారు చేస్తే నెలకు సరిపడా సంపాదించుకోవచ్చని సారా వైపే మొగ్గుచూపుతున్నారు. పలు గ్రామాల్లో సారా తయారీ విచ్చలవిడిగా జరుగుతున్నా అధికారులు నామమాత్రపు దాడులకే పరిమితమవుతున్నారు. ఒకవేళ ఎక్కడైనా తయారీదారులు, అమ్మకందారులను పట్టుకున్నా నామమాత్రపు కేసులతో సరిపెడుతున్నారు. ఒకరిద్దరిపై నెట్టేసి మిగిలిన వారు యథాప్రకారం సారా కాస్తూనే ఉన్నారు. గతంలో పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చినా మరలా అదే వృత్తిని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే.

# సత్తుపల్లి జి.ఎం ఆఫీస్‌కు గ్రీన్ సిగ్నల్ -సి అండ్ ఎం.డి

**-ఐదు లక్షలటన్నుల నుండి 114 లక్షల టన్నుల చేరిన ఉత్పత్తి**

**-ఉద్యోగులు కార్మికుల సమావేశంలో సి ఎం డి**

**సత్తుపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి సందర్శించి వ్యూ పాయింట్ నుండి ప్రాజెక్ట్ పనితీరును పరిశీలించిన అనంతరం సత్తుపల్లి సింగరేణి అధికారులతో సోమవారం రాత్రి కలిసి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం మాట్లాడారు. సింగరేణిలో 11 ఏరియాలలో ఎక్కడా లేనివిధంగా సత్తుపల్లిలో సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు సహకరించిన ఉద్యోగులకు సింగరేణి సి అండ్ ఎం.డి బలరాం శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు, అధికారులు సమిష్టి కృషితో చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఉత్పత్తి సాధించినందుకు సీఎండీ బలరాం వారికి శుభాకాంక్షలు తెలియ చేశారు . సత్తుపల్లిలో సింగరేణి ప్రారంభమైన 2005 లో 5 లక్షల టన్నుల ఉత్పత్తి ప్రారంభించి ప్రస్తుతం 114 లక్షల టన్నుల ఉత్పత్తి సాధిస్తున్న ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సత్తుపల్లి ఉద్యోగుల చిరకాల కోరిక సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం మరియు పలు సమస్యల పరిష్కారాని కొద్ది రోజులలో సత్తుపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభిస్తామని , ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యుల ఆరోగ్యం విషయమై డిస్పెన్సరీని అన్ని వసతులతో ఆధునికరిస్తామని సి అండ్ ఎం.డి బలరాం తెలియజేశారు. అదేవిధంగా సత్తుపల్లిలో నిర్మించిన సింగరేణి కాలనీని ప్రత్యేకంగా నేనే సందర్శిస్తానని అన్నారు. అతి తొందరలో అన్ని సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని సింగరేణి సంస్థ పురోభివృద్ధికి , సంస్థ మనగాడికి ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందని భవిష్యత్తులో సింగరేణి సంస్థ నిర్దేశిత లక్షలకు అనుగుణంగా , రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఉద్యోగులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షలెం రాజు , జే.వి.ఆర్ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహల్లాద్ , కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు , జే.వి.ఆర్ ఓసి మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు , కిష్టారం ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ , సీనియర్ పి.ఓ దేవదాస్ , అధికారులు దుర్గాప్రసాదరావు , రమాకాంత్ , గిడ్ల రాజు , భాస్కరరావు , అఖిల్ , విక్రమ్ బాబు , గోవిందు ఏఐటీయూసీ నాయకులు సముద్రాల సుధాకర్ , నరసింహారావు , ఐ.ఎన్.టి.యు.సి సంఘం నాయకులు నాగ ప్రకాష్ , రామారావు ఇతరులు పాల్గొన్నారు.

# గ్రూప్I సాధించిన గిరిజన యువకుడు

**తల్లి కోరిక నెరవేర్చిన ప్రమోద్ సాయి**

**సత్తుపల్లి ఏప్రిల్ 1 ప్రభాత వార్త**

కృషి పట్టుదల ఉంటే ఏ కులంలో వారైతే నేమి అనుకున్నది సాధించి తీరతారనేది ఈ గిరిజన యువకుడు గ్రూప్1 సాధించిన ఫలితమే



నిదర్శనం. అమ్మకు తన కొడుకు సివిల్ సర్వెంట్ కావాలని కోరికను గ్రూప్1 సాధించి అ వ ం ్మ కోరిక నెరవేర్చాడు కొడుకు ప్రమోద్ సాయి.సత్తుపల్లి పట్టణంలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థి తాటి ప్రమోద్ సాయి గ్రూప్1పోస్ట్ సాధించాడు. మండల పరిధిలో గల కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ గా పని చేస్తున్న తాటి సుదర్శనమ్మ పెద్ద కుమారుడే ప్రమోద్ సాయి.రెండో కుమారుడు ప్రదీప్ చంద్ర.వీరి స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లోని తాటి సుబ్బన్న గూడెం కాగా విద్యాభ్యాసం సత్తుపల్లి లోనే కొనసాగింది. ప్రమోద్ సాయి విద్యాభ్యాసం సత్తుపల్లి లోని వి.వి. విద్యాలయంలో జరిగింది. ఇంజనీరింగ్ విద్య హైదరాబాద్ వి.యన్.ఆర్.విజ్ఞాన జ్యోతిలో పూర్తి చేసారు.తండ్రి తాటి రామచంద్రరావు పిల్లలు చిన్న వయసులో ఉన్నపుడే చనిపోవడంతో తల్లి సంరక్షణలో పెరిగారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్1ఫలితాలలో 464మార్కులు(హాల్ టికెట్ నెంబర్240916327) సాధించాడు. రాష్ట్ర ర్యాంకు 317 కాగా యస్.టి. (ఆదివాసి కోయ )సామాజిక వర్గంలో జోన్1లో 10 వ ర్యాంకు సాధించారు. ఎలాంటి కోచింగ్ తీసుకోలేదు అమ్మ కలను నెరవేర్చాను గ్రూప్1పరీక్షలకు ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా తాను ఇంటి వద్ద స్వయంగా తయారైనట్లు ప్రమోద్ సాయి చెప్పారు.ఢిల్లీ లోని వాజిరం కోచింగ్ సెంటర్ లో ఐఏయస్.శిక్షణ తీసుకుంటున్న సమయంలో 2018లో ఏక్సిడెంట్ కారణంగా తీవ్ర గాయాలయ్యి 6సంవత్సరాల విలువైన కాలాన్ని ఆసుపత్రిలో వైద్య చికిత్స కారణంగా కోల్పోయానని,ఐనప్పటికీ ఆత్మ విశ్వాసం కోల్పోకుండా తనకు తాను ధైర్యం చెప్పుకుంటూ అమ్మ ప్రోత్సాహంతో చదివి మెయిన్స్ కు క్వాలిఫై అయ్యానని తెలిపారు.నేను సివిల్ సర్వెంట్ కావాలన్నది అమ్మ కల గ్రూప్1సాధించి అమ్మ కలను నెరవేర్చారు ప్రమోద్ సాయి.

# రామయ్య భక్తులు వేసవి తాపానికి గురికాకుండా ప్రణాళికలు

**-భక్తులు ఉపశమనం పొందేలా మొదటి ఫాగ్‌మీస్ట్ వినియోగం**

**-ఈనెల 5వ తారీఖు వరకు పనులు పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవమునకు విచ్చేసే ప్రముఖులకు, భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరు ఇబ్బందులు పడకుండ మొట్టమొదటిసారిగా ఫాగ్ మీస్ట్ ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలంలోని స్వామి వారి కళ్యాణం జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణం కొరకు జరుగుతున్న ఏర్పాట్లను ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన పరిశీలించారు. వివిఐపీలు, వీఐపీలు మరియు భక్తులు కూర్చొని స్వామి వారి కళ్యాణం అందరికీ కనిపించేలా తిలకించే విధంగా ప్రదేశాలను సెక్టార్లవారీగా ఏ విధంగా ఏర్పాట్లు చేయాలో అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి



వారి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలకు వి వి ఐ పి, విఐపి లతోపాటు దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ప్రశాంతంగా కళ్యాణం, పట్టాభిషేకం వీక్షించడానికి మిథిలా స్టేడియంలోని సౌకర్యాలు ఈనెల 5వ తారీఖు వరకు పనులు పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, భక్తులకు మంచినీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ మరియు వై టి సి, స్వచ్ఛంద సంస్థల ద్వారా భద్రాచలంలోని స్వామివారి కల్యాణ మండపంతో పాటు ముఖ్య కూడళ్ళలో వాలంటీర్స్ ద్వారా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని, భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామని, వచ్చే భక్తులు భద్రాచలం పట్టణాన్ని కలుషితం చేయకుండా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకొని ఎక్కువ శాతం పేపర్ బ్యాగులను ఉపయోగించాలని, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, భద్రాచలం పట్టణంలో, గోదావరి ఘాటు దగ్గర, టౌన్ పాయింట్లలో టాయిలెట్లు ఏర్పాటు చేశామని, భక్తులు సెద తీరడానికి అన్నిచోట్ల టెంట్లు, చలువ పందిళ్లు నిర్మాణం చేపట్టామని, భక్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామపంచాయతీ ద్వారా డస్ట్ బిన్లు ఏర్పాటు చేశామని, పంచాయతీ సిబ్బంది చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా అన్నిచోట్ల సిబ్బందిని అందుబాటులో ఉంచామని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి దర్శనాన్ని చేసుకొని తీర్థ ప్రసాదాలు అందుకొని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అధికారులందరూ మీకు సహాయ సహకారాలు అందిస్తారని, భక్తులు కూడా తొందరపడకుండా అధికారుల సూచనలు పాటించి వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి,తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మయ్య, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏవో గన్యా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకునేలా గిరిజన మ్యూజియంను రూపొందించడం అభినందనీయం

-శ్రీరామనవమికి వచ్చే భక్తులకు మ్యూజియంను సందర్శించేలా ప్రణాళిక

-టూరిజం స్పాట్‌ల సర్వాంగ సుందరంగా విద్యుత్ కాంతుల అలంకరణ

-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్





భద్రాచలం, ప్రభాతవార్త : ఆదివాసి గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా నేటి యువతరానికి పాతకాలపు కట్టుబాట్లు వారి జీవన శైలి తెలుసుకొని ఆచరించే విధంగా మరియు భద్రాచలం స్వామివారి కళ్యాణానికి వచ్చే భక్తులు గిరిజనుల జీవనశైలి తెలుసుకునే విధంగా గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన సందర్శించి మ్యూజియంలో గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కల్చర్కు సంబంధించిన కళాఖండాలను పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తాతల కాలం నాటి పాత తరం గిరిజనుల ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, అడవులనే నమ్ముకొని జీవించిన విధివిధానాలను నేటి గిరిజన యువత అవగాహన కల్పించుకొని ఆచరించే విధంగా మ్యూజియంలో పొందుపరిచిన ప్రతి కళాఖండాలు చూపరులకు ఆకట్టుకునే విధంగా ఉన్నాయని అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఖండాంతరాలకు తెలిసే విధంగా గిరిజన మ్యూజియమును శ్రీరామనవమి రోజున ప్రారంభిస్తున్నామని, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులు మ్యూజియం కూడా సందర్శించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ సందర్శకులకు ఆకట్టుకునేలా మ్యూజియంలోని ప్రతి కళాఖండాలను చూపరులకు ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేశామని, గిరిజనుల సాంస్కృతిక సాంప్రదాయాలు మరియు గిరిజనులు వేటాడే పద్ధతి, వారి జీవన విధానాలు, పల్లె ప్రాంతాలలో పంచాయతీలకు సంబంధించిన రచ్చబండ, గిరిజన తెగలకు సంబంధించిన దేవతామూర్తులను మరియు పూజా విధానం, పాతకాలపు ఇండ్లు, వారి ఆయుధాలు అన్ని మ్యూజియంలో పొందుపరిచామని, కళలకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను కూడా ఏర్పాటు చేశామని, మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకుల కొరకు చిన్నపిల్లలకు బోటింగ్ సౌకర్యం కల్పించామని, చిన్నపిల్లలు ఆడుకునే క్రీడా స్థలంతో పాటు సందర్శకులు ఆదివాసి గిరిజనుల వంటకాలను చవి చూడడానికి స్టాల్స్ ఏర్పాటు చేశామని, మ్యూజియం సందర్శించిన పర్యాటకులు సేద తీరడానికి పార్కును కూడా సిద్ధం చేశామని, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను టూరిజం స్పాట్‌గా చేయడానికి అన్ని హంగులతో ఈ మ్యూజియంను సర్వ సుందరంగా విద్యుత్ కాంతులతో అలంకరించామని, సందర్శకులు తప్పకుండా ఈ మ్యూజియంను సందర్శించి ఆదివాసి గిరిజనుల యొక్క సాంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవడంతో పాటు ఎటువంటి కల్తీ లేని గిరిజనుల వంటకాలను తనివి తీర చవి చూసి సంతోషంగా వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, తాసిల్దార్ శ్రీనివాస్, మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## రామయ్య భక్తులకు టీజీజీఆర్ఈఏ సేవా కార్యక్రమాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాద్రి లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు సంఘం సభ్యులు సమావేశమై భద్రాచలం ఆర్డీవో విజ్ఞప్తి మేరకు ఈ నెల 6వ తారీఖున జరగబోవు శ్రీ సీతా రామ చంద్రుల కల్యాణం కోసం భద్రాద్రి కి వచ్చే రామ భక్తులకు ఉడుత భక్తిగా పులిహోర, పానకం మరియు మజ్జిగ లను కార్యాలయం వద్ద ఉచితంగా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షుడు జి.భూషన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి సంఘ సభ్యులందరూ ఆ రోజు జరిగే కార్యక్రమానికి హాజరై భక్తులకు ప్రసాదాలు అందించి వారి ఆకలిని కొంతైనా తీర్చాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. 6వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ప్రసాదాల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామని వెల్లడించారు. సమావేశంలో గోళ్ల భూపతి రావు, వెంకన్న, హనుమంత్ రావు, సత్యనారాయణ, శ్రీరామచందర్‌రావు, మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి తిరుకల్యాణంకు బియ్యం వితరణ



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : ఏప్రిల్ 6వ తేదీన దక్షిణ అయోధ్య భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి తిరుకళ్యాణమునకు విచ్చేస్తున్న భక్తులకు అన్నదాన నిమిత్తం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని ఎయిడ్ ఇండియా ఫౌండేషన్ (యూఎస్ఏ) 20 బస్తాలు బియ్యం(5 కింటాళ్ల)ను భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఎల్.రమాదేవికు జేడీ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ... జేడీ ఫౌండేషన్‌కు అమెరికాలో ఉన్న కూడా భద్రాచలం దేవస్థానంకు బియ్యం అందించిన ఎయిడ్ ఇండియా ఫౌండేషన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్ని, సునీత, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం గోదావరి వద్ద కోటి దీపోత్సవం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలంలోని గోదావరి నది వద్ద మంగళవారం సాయంత్రం కోటి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ కు చెందిన కళ్యాణ అప్పారావు బృందం కోటి గోటి తలంబ్రాలను సమర్పించడానికి భద్రాచలం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో గోదావరి ఒడ్డున కోటి దీపోత్సవం నిర్వహించారు. మహిళా భక్తులంతా 365 వత్తులతో కూడిన నేతి దీపాలను వెలిగించారు. సీతారాములను, కోటిగోటి తలంబ్రాలను దీపాల మధ్యలో నుంచి పూజలు చేశారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

-ఎస్ఎఫ్ఐప్రజా పాలనలో కూడా ఆగని అక్రమ అరెస్టులు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ విద్యార్థి సంఘాల నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా అర్ధరాత్రి సమయంలో, తెల్లవారుజామున ముందస్తు అదుపులోకి తీసుకునే పేరుతో విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేస్తున్న తరుణంలో గత పాలనలో మాదిరిగానే కార్యక్రమాల పిలుపు అంటే అరెస్టు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనలో ఏ కారణం లేకుండానే నిర్బంధిస్తున్నారని, 7వ గ్యారంటీ ప్రజాస్వామ్యాన్ని కాపాడతానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం పాలు చేస్తున్నారని, దీనిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని విద్యార్థి సంఘాలుగా విజ్ఞప్తి చేశారు.

## ద్విచక్ర వాహన నిందితుడు అరెస్టు రిమాండ్

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 1 ప్రభాతవార్త



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ద్విచక్ర వాహనాల నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వద్దే ఉదయ్ కుమార్ వద్దే ఉదయ్ కుమార్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి, జల్సాలకు అలవాటుపడి, ఇళ్లల్లో దొంగతనాలు ఎంచుకున్నాడు, వాహనాలు దొంగతనాలు చేస్తూ నేరాల బాట పట్టిన భద్రాచలం ప్రాంతానికి చెందిన కోడి శేఖర్ అలియాస్ జంపన్న పోలీసులకు పట్టుబడ్డాడు, మంగళవారం కానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంచాక్షరి కాలనీ, వెలుగుమట్ల, ప్రాంతంలో నిందితుడు ఉన్నట్లు సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నారు, పోలీసుల విచారణలో ఖమ్మం టౌన్, టూ టౌన్, హవేలీ పోలీస్ స్టేషన్లో పరిధిలో మరో నిందితులతో కలిసి 9 దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు, అతని వద్ద నుంచి పది గ్రాముల బంగారం, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు, మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు, కేసును ఛేదించి నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు హరికృష్ణ, బోరయ్యలను జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టౌన్ ఏసిపి, ఎస్ వి రమణమూర్తి అభినందించారు

## స్విమ్మింగ్ కొరకు దరఖాస్తులు..

ఇల్లందుఅర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈత కొలను ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభిస్తున్నామని, స్విమ్మింగ్ శిక్షణ కోసం కార్మికుల వద్ద నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఏరియా జియం వి.కృష్ణయ్య తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉండడానికి, మానసిక ఉల్లాసానికి ఈత అనేది చాలా చక్కటి క్రీడ అన్నారు. చాలా మంది ఉద్యోగులు సరైన శారీరక శ్రమ లేనందున అనారోగ్య పాలవుతున్నారని పేర్కొన్నారు. స్థానిక 24 ఏరియాలో ఉన్న ఆఫీసర్స్ క్లబ్ లోని స్విమ్మింగ్ పూల్ ను ఉపయోగించుకొనుటకు ఉత్సాహవంతులైన ఉద్యోగులు, వారి పిల్లలకు ఈ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆసక్తి గల ఉద్యోగస్తులు జియం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో సంప్రదించాలన్నారు.

# ఇచ్చిన మాట తప్పిన సీఎం, డిప్యూటీసీఎంలపై కేసు నమోదు చేయాలి

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 01 ః**

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారెంటీలపేరుతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన మాట తప్పినందుకు రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కలపై కేసు నమోదుచేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కలపై మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమలుకాని 6గ్యారెంటీలు, 420హామీలను ఇచ్చి 15నెలలైనా అమలుచేయడంలేదని అన్నారు. మాయమాటలతో ప్రజలను కాంగ్రెస్‌ప్రభుత్వం మోసంచేసిందన్నారు. ప్రజలకు మాయమాటలుచెప్పి 6గ్యారెంటీలు ఇచ్చిన మాటతప్పిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలపై ఖచ్చితంగా కేసు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. తొలుత బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్



కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్‌వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, నూకారపు రమేష్, ముత్యం బాబు, బోశెట్టి రవి, సృజన్, రంజిత్, ముద్దంగుల కృష్ణ, అక్కి నర్సింహారావు, ఆవుల నర్సింహారావు, టి.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు న్యాణ్యమైన సన్నబియ్యం

**- బియ్యం పంపిణీ సక్రమంగా జరగాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 01 ః**

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం నిరుపేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించిందని, సన్నబియ్యం పంపిణీ ఉచితపథకం చరిత్రలో నిలిచిపోతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం సమితిసింగారం గ్రామంలోని 9నెంబరు రేషన్‌షాపు నందు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీచేసి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమపథకాల ఉద్దేశ్యం సామాన్యప్రజలకు ఆర్థికభారం తగ్గించి వారి జీవనప్రమాణాలు మెరుగుపరిచేలా చేయడమేనన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉగాది పండుగరోజున ప్రతిష్టాత్మకంగా ఉచితసన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారన్నారు. సన్నబియ్యం పంపిణీ సక్రమంగా జరగాలన్నారు. ఈపథకం ద్వారా అర్హతగల లబ్ధిదారుల కుటుంబాలు నాణ్యమైన బియ్యం ఉచితంగా పొందేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, సివిల్ సప్లై డీటీ డి.శివకుమార్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, నీలకంఠేశ్వరస్వామి ఆలయచైర్మన్ కూచిపూడి బాబు, సామా శ్రీనివాసరెడ్డి, ఎస్.గణేష్‌రెడ్డి, రేషన్‌డీలర్లు కొడాలి వెంకటేశ్వరరావు, ఈశ్వరమ్మ, రమాదేవి, శ్రీనివాసరావు, అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాస పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 01 ః**

రాష్ట్రప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలయువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాజీవ్ యువవికాసపథకాన్ని అమలుచేస్తుందని, ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఈ పథకం గడువు ఈ నెల 5 నుంచి 14వ తేదీవరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైనవారికి రూ.50వేల నుంచి



రూ.4లక్షల వరకు రుణం లభిస్తుందన్నారు. సబ్సిడీ శాతం ఎంచుకున్న పథకంపై ఆధారపడి ఉంటుందని, ఈ పథకం ద్వారా రూ.50వేల వరకు వందశాతం సబ్సిడీ, రూ.51వేల నుంచి లక్షవరకు 90శాతం, రూ.1.1లక్షల నుంచి రూ.2లక్షలవరకు 80శాతం, రూ.2.1లక్షల నుంచి రూ.4లక్షల వరకు బలహీనవర్గాలకు 70శాతం, ఇతరులకు 90శాతం సబ్సిడీ కల్పిస్తుందన్నారు. అర్హతకలిగిన యువత గడువులోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# సింగరేణి కార్మికులకు స్వీట్‌బాక్సులు ఇవ్వాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 01 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు సింగరేణి కార్మికులకు స్వీట్‌బాక్సులు ఇచ్చి ప్రోత్సహించాలని తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) ఏరియా వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రకృతిపరంగా అనేక ప్రతికూల వాతావరణం ఎదురైనప్పటికీ సమిష్టికృషితో ఏరియా కార్మికులు పూర్తి లక్ష్యాన్ని సాధించారని, లక్ష్యం పూర్తిచేసిన కార్మికవర్గానికి యాజమాన్యం స్వీట్‌ప్యాకెట్లు అందజేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు ఇజ్రాయిల్, రామాచారి, పవన్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 01 ః**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బూర్గంపాడు మండలానికి చెందిన లబ్ధిదారునికి రూ.60వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రామాలయంను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల కార్యదర్శి

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 01:**



మండలం లోని మొండికుంట లో సీతా రామచంద్రస్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల కార్యదర్శి మేకల అశోక్ కుమార్ సతీసమేతంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. రామాలయ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి ఆలయం వివరాలను ఆయనకు తెలియజేశారు. అనంతరం ఎన్నికల కార్యదర్శి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు కాసరబాద శ్రీను, కొల్లు మల్లారెడ్డి, మేడవరపు సుధీర్ ,పాటి మన్మధ రెడ్డి,రామగిరి భాస్కర్ ,యంగలి భిక్షం రెడ్డి,రణబోతుల రామిరెడ్డి,ఎడ్ల ప్రతాపరెడ్డి,తోట రాములు,పాటి వెంకటరెడ్డి,బొడ్డోజు రామాచారి, పసుల లింగయ్య,కుందూరు శ్రీనివాస రెడ్డి,పగడాల రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకే పోడుపట్టాలు ఇవ్వాలి

**- జాతీయ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్**

**పినపాక ప్రబాత వార్త, ఏప్రిల్ 1:**



అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 (ఆర్ఓఎఫ్ఆర్ 2006) ఉల్లఘంన చేస్తూ ఏజెన్సీ లో గిరిజనులకు మాత్రమే పోడు హక్కు కల్పించకుండా గిరిజనేతరులకు సైతం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వడం పట్ల జాతీయ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా జాతీయ ఆదివాసి అభ్యుదయ సంఘం జిల్లా నాయకులు గోగ్గాల రామకృష్ణ దొర మంగళవారం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పోడు కొట్టుకొని వ్యవసాయం చేసిన గిరిజనులకు ఆర్ఓఎఫ్ 2006 చట్టం ప్రకారం హక్కులు కల్పించాల్సి ఉండగా ఏజెన్సీ చట్టాలు ఊలంపిస్తూ గిరిజనేతరులు అటవీ హక్కులు పొంది వ్యవసాయం చేస్తున్నారని అయన అన్నారు. ఎంతోకాలం నుంచి పోడు కొట్టుకొని వ్యవసాయం చేస్తున్నా అమాయకులైన ఆదివాసి గిరిజనులకు న్యాయం చేయాలని, అదేవిదంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ మార్గంలో పోడుభూమి హక్కులను పొందిన గిరిజనేతర్ల పోడు హక్కు పట్టాలను తక్షణమే రద్దుచేస్తూ అక్రమంగా సేద్యం చేస్తున్న అటవీ భూములను తక్షణమే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని భూమిలేని నీరుపేద ఆదివాసి ప్రజలకు పోడు పట్టాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న బస్సు ఫిల్టర్‌ని పరిశీలించిన

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**కరకగూడెం,ప్రభాతవార్త:**



మండలంలోని బట్టుపల్లి గ్రామం వీరాపురం క్రాస్ రోడ్ నందు అసంపూర్తిగా ఉన్న బస్సు షెల్టర్ ని పరిశీలించి త్వరలోనే బస్సు షెల్టర్ ని నూతన కట్టడాలతో ప్రారంభిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు . ఈ యొక్క కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

6 గ్యారంటీలు, 420 దొంగ హామీలతో రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ లు ఆరోపించారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలపై కేసు నమోదు చేయాలని ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే ప్రజాపాలన కాదు, పీడించే పాలన అని విమర్శించారు. ప్రజలకు ఇస్తానన్న హామీలు నెరవేర్చకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 15 నెలల సమయం గడుస్తున్న కూడా హామీలు అమలు చేయడంలో విఫలం కావడమే కాకుండా అసెంబ్లీ సాక్షిగా హామీలు అమలు చేయలేమంటూ చేతులెత్తేసిన మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎమర్జెన్సీ ని తలపించేలా ఇందిరమ్మ పాలన కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే కేసులతో పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. 15 నెలల సమయంలో కేవలం డైవర్ట్ రాజకీయాలకే రేవంత్ ప్రభుత్వం పనిచేసిందే తప్ప రాష్ట్రంలోని ఏ ఒక్క రంగాన్ని కూడా ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకున్నది లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలకు ఆకర్షితులై ఓటు వేసి నేడు పశ్చాత్తాప పడుతున్నారని పేర్కొన్నారు. ఆనాడు ఇంటింటికి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రతి ఒక్క గ్యారెంటీ ని అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు పంచిన ప్రభుత్వానికి నేడు ప్రజలలో గ్యారెంటీ లేకుండా పోయిందని, ఇది పూర్తిగా ప్రభుత్వ విఫలమని, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు ఎన్నికల్లో ఖచ్చితంగా హామీలను నెరవేరుస్తామని ప్రమాణాలు చేసి నేడు గద్దెనెక్కిన తర్వాత హామీలు అమలు చేయలేమని ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, యలమందల వీణ, తోట లలిత శారదా, సిలివేరు అనిత, నాయకులు సిలివేరు సత్యనారాయణ, లకావత్ దేవిలాల్ నాయక్, పరుచూరి వెంకటేశ్వర్లు, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, అజ్మీర భావ్ సింగ్ నాయక్, దాస్యం ప్రమోద్, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సా త్తాల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, సర్దార్ పాషా, నారపాక వసంతరావు, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, ఆదూరి రవి, కాసాని హరిప్రసాద్ యాదవ్, సనా రాజేష్, ఈదుల ముత్తయ్యా, సంద ప్రవీణ్, గడ్డి శ్రీను, పరికపెల్లి శ్రీను, వార రమేష్, కందుల రఘువీరా రెడ్డి, మలుగుండు ఉపేందర్, సుందరగిరి శీను, నీలం రాజశేఖర్, భూక్య సురేష్, ఘాజి, పూదూరి లక్ష్మీనారాయణ, బోలా గోపి, నెమలి నిఖిల్, మునిగంటి శివ, రామ్ లాల్ పాసి, కడగల నారాయణమ్మ, మదర్బి, మహబూబి, మైసూర్, సరోజ, ఆంజనేయులు మంగీలాల్, ఆయిల్ నారాయణ, సమ్మయ్య, భూక్యా హుస్సేన్, బానోతు భద్రం, బోడ రమేష్, అజ్మీర కవిత తదితరులు పాల్గొన్నారు.



## యధావిధిగా కొనసాగనున్న జెకె 5 ఓసి



**ఇల్లందుఅర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

బొగ్గు నిక్షేపాలు లేవని జెకె 5 ఓసిని బంద్ చేసి కార్మికులను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడం జరగదని, పూసపల్లి ఓసి ప్రారంభమైంతవరకు జెకె 5 ఓసిలో ఉత్పత్తి యధావిధిగా కొనసాగుతుందని ఐఎన్టియుసీ వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జెకె 5 ఓసిలో జరిగిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియా మనుగడ కోసం ఐఎన్టియుసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర మినిమం వేజ్ కార్పొరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్, ఎమ్మెల్యే కోరం కనకయ్యల సహకారంతో పూసపల్లి ఓసి ప్రారంభం అయ్యేవరకు జెకె 5 ఓసిలో ఉత్పత్తి కొనసాగేలా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థతో మాట్లాడటం జరిగిందన్నారు. ఇల్లందు మనుగడ ప్రశ్నార్థకంగా మారొద్దనే లక్ష్యంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య సైతం ఓసిలోకి వెళ్లి అక్కడ పరిస్థితులను తెలుసుకొని ఇల్లందు నుంచి ఒక్క కార్మికుడిని కూడా బదిలీ కావద్దని అధికారులను కోరున్నట్లు తెలిపారు. మార్చి 28న ఎమ్మెల్యే ఇల్లెందు ఐఎన్టియుసి బృందాన్ని హైదరాబాద్ తీసుకువెళ్లి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సింగరేణి సీ అండ్ యండిలను కలిసి వినతి పత్రాలను అందజేశామన్నారు. సింగరేణి సీ అండ్ యండి జీఎం సేఫ్టీ, డైరెక్టర్ (పి అండ్ పి) లను ఇల్లందు వెళ్లి జెకె 5 ఓసి పరిస్థితిని తెలుసుకోని పూసపల్లి ఓసి మొదలయ్యేవరకు జెకె 5 ఓసి యధాతథంగా కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకూరి బాబురావు, గోచికొండ సత్యనారాయణ, మహబూబ్, నవీన్, మాధవ్, బొల్లెద్దుల ప్రభాకర్, కొచ్చర్ల ప్రభాకర్, రాజన్న, మెరుగు రమేష్, రామారావు, ఆనంద్, కుమార్ సింగ్, బి. నాగేశ్వరరావు, బండి రాము, మేకల శంకర్ రావు, తోట వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని అధిగమించిన ఏరియా

**ఇల్లెందు అర్బన్ ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు 202425 వార్షిక సంవత్సరానికి గాను నిర్దేశించిన 41.30 లక్షల టన్నులకు గాను 42,75,274 టన్నులతో 104 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. మంగళవారం స్థానిక జియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో అరవిక శాతం మాత్రమే ఉత్పత్తి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. మార్చి నెలలో 45 రేకుల బొగ్గును రవాణా చేశామని, 3.58 లక్షల టన్నుల బొగ్గులు బట్వాడ చేయడం జరిగిందన్నారు. జెకె 5 ఓసిలో సేఫ్టీగా బొగ్గు వచ్చే వరకు తీయడం జరుగుతుందని తెలిపారు. నూతన జెకె ఓసికి వచ్చే నెలలో ఈసి అనుమతి వచ్చే అవకాశం ఉందన్నారు. నూతన జెకె ఓసికి 190 మీటర్ల వరకు బొగ్గు తీసే అనుమతి ఉందని, 12 ఏళ్ళు బొగ్గు ఉత్పత్తి సాధ్యమవుతుందని, 20 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందన్నారు. రక్షణతో ఏలాంటి ప్రమాదాలు లేకుండా ఉత్పత్తి సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏజియం ఐఈడి గిరిధర్ రావు, సివిల్ డిజియం రవికుమార్, డిజియం (పర్సనల్ ) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరానీ టీ స్టాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇల్లందుటౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

పట్టణంలోని మెయిన్ రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన ఇరానీ టీ స్టాల్‌ను ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి చిన్నతరహా వ్యాపారాలు యువతకు ఉపాధిని అందించడంతో పాటు, పట్టణంలో కొత్త జీవన స్రవంతిని తీసుకువస్తాయి అన్నారు. వ్యాపార అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## సన్న బియ్యం ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని పట్టణంలోని రెండో వార్డులో మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్న బియ్యం అందించాలనే ఆలోచన ఎంతో గొప్పదని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, మాజీ కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, నాయకులు చిల్లా శ్రీనివాస్, కాకటి భార్గవ్, ఉల్లింగ సతీష్, జాఫర్, ఎర్రసంగి వెంకన్న, సైదా మియా, వెంకన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె5, కోయగూడెం ఓసిలలోని ఉద్యోగులకు మంగళవారం మజ్జిగ ప్యాకెట్లను కాలరీ మేనేజర్ పులి పూర్ణచందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి ఉద్యోగుల దాహార్తిని తీర్చేందుకు నాణ్యమైన మజ్జిగ ప్యాకెట్లను అందజేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల భద్రతకు అత్యధికంగా ప్రాధాన్యతమిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, యు. బ్రహ్మం, రవి, శ్రీకాంత్ గుర్తింపు సంఘ నేతలు శ్రీనివాస్ రెడ్డి, చిక్క శ్రీనివాస్, సామల శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘ నాయకులు భుక్య నాగేశ్వరరావు, రాకురి బాబురావు, బండి రాము, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో మౌలికవసతులకల్పనకు కృషి చేస్తా

**- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్‌ను సత్కరించిన ఎంఎల్ఏ జారె**

**- మంచినీటి ప్యూరిఫైయర్‌ను ప్రారంభించిన జడ్జి భవాని**

**దమ్మపేట రూరల్, ఏప్రియల్ 1, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో ఉన్న ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం పరిశీలన చేశారు. ఇటీవల జరిగిన బార్ ఎన్నికలలో వరుసగా రెండవసారి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన మారం సతీష్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం మొదటి మహిళా న్యాయమూర్తి గా విచ్చేసిన బి.భవాని ని శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోర్టు ఆవరణలో ఉన్న మౌలిక సమస్యల పరిష్కారానికి తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాటిలో భాగంగా ముఖ్యంగా కోర్టు ఆవరణకు తగిన స్థలాన్ని కేటాయించాలని కోరారు. అదేవిధంగా న్యాయవాదులకు అవసరమైన క్వార్టర్స్ కు కూడా సహకరించాలని కోరారు. త్రాగునీటికోసం బోరు సౌకర్యం కావాలని బార్ అధ్యక్షులు విన్నవించుకోగా వెంటనే అధికారులకు తగు విషయమై నివేధిక అందించాలని అధికారులను కోరారు. అనంతరం రహదారికి ఉన్న మలుపుల వలన తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని , అందువల్ల నివారణగా ప్రమాద హెచ్చరిక బోర్డులను, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించాలని కోరారు. టాయిలెట్స్, వాష్‌రూమ్స్ లేక ఇక్కడికి వచ్చిన కక్షిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంతేగాక కోర్టు సిబ్బంధి, న్యాయవాదులు కూడా అనేక విధాలుగా అసౌకర్యాలను చూడాల్సి వస్తుందని ఆవేధన చెందగా త్వరలోనే నూతన టాయిలెట్స్ ఏర్పాట్లు చేయిస్తామని హామీ ఇచ్చారు.

**మంచినీటి ప్యూరిఫైయర్‌ను ప్రారంభించిన జడ్జి భవాని**



కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్ తనయుడు పవన్‌కుమార్ జ్ఞాపకార్థం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన త్రాగునీటి ప్యూరిఫైయర్‌ను జడ్జి బి.భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉదయం లేవగానే స్వచ్ఛమైన త్రాగునీటిని అరలీటరు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వేసవిలో త్రాగునీటిని తరచుగా తీసుకోవాలని , శరీరంలో అధికంగా తేమశాతం ఉండేలా ప్రతిక్కొరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. స్వచ్ఛందంగా పలువురి శ్రేయస్సు కోసం త్రాగునీటి ప్యూరిఫైయర్‌ను అందించిన చిన్నశెట్టిని జడ్జి భవాని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావు గంగాధర రావు, పగడాల రాంబాబు, యరగొర్ల రాదాకృష్ణ, చామర్తి గోపీశాస్త్రి, న్యాయవాదులు గొంది మురళీమోహన్,లక్కినేని నరేంద్ర,సంజయ్, బాలరాజు,అరుణ,ఉదయ్, సంధ్యారాణి,దారా మాధవరావు తదితరులు ఉన్నారు.




## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

**దమ్మపేట, ఏజెన్సీ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



పేదలకు ఉచితంగా అందించే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రభుత్వ రేషన్ దుకాణంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ లో ప్రారంభించారన్నారు. మండల కేంద్రం దమ్మపేటలో ఉచిత రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. నేటి నుంచి అన్ని రేషన్ దుకాణాల్లో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వాగ్దానాలన్నీ నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో జీసిసి డైరెక్టర్ రాజేష్ మేనేజర్ పాపారావు, డిప్యూటీ తాహ సిల్దార్ వాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, యుగంధర్, పగడాల రాంబాబు, చామర్తి గోపి శాస్త్రి, గట్ల సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలి

**- హెచ్‌సీయూ భూములను ఖాళీ చేయించడం దారుణం**

**- మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లో ఫిర్యాదు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:**

ఆరు గ్యారెంటీలు ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి వనమావెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. 420 వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దాన నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల అసహ్యించుకుంటున్నారని, హెచ్ సి యు భూములను అక్రమంగా అర్ధరాత్రి పూట బుల్డోజర్లతో ఖాళీ చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించారు. హెచ్‌సీయు యూనివర్సిటీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులను, మహిళా విద్యార్థులని చూడకుండా బట్టలు చిరిగేలా కొట్టిన పోలీసుల వైఖరిని తప్పుబట్టారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని, తెలంగాణలో ప్రజాపాలన పేరుతోటి అధికారంలోకి వచ్చి రాక్షస పాలన చేస్తున్నారని అని కాంగ్రెస్ ప్రభుత్వం పై దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిరసనగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల



బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మందర్ బండారి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూదల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉద్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోతి, సాగర్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు బత్తుల మధు చంద్ బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ (సంపు), నాగబాబు, రాజేంద్రప్రసాద్, జానీ, తాండ్ర శీను, కరాటే శీను, తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**ఏఐటీయూసీ**



**కల్లూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:**

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిని కొనసాగించాలని జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కల్లూరు లోని మండల పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షతన సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి కనీస వేతనం 18,500 ఇవ్వాలని కారోబార్ ,బిల్ కలెక్టర్లను, గ్రామపంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని పంచాయతీ సిబ్బందికి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని, పంచాయతీ సిబ్బంది మరణించినచో ఆ కుటుంబానికి 10 లక్షలు చెల్లించాలని, మరియు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పంచాయతీ సిబ్బందికి బీమా సౌకర్యం కల్పిస్తూ, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కంభంపాటి మహేష్, బానోత్ మంగీలాల్ ,జానపాటి మల్లేష్ ల,తోపాటు మండల ఏఐటీయూసీ నాయకులు దామాల దయాకర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చని ప్రభుత్వంపై ఫిర్యాదు

**దమ్మపేట రూరల్, ఏప్రియల్ 1, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను ఏప్రియల్ ఫూల్ చేసిందని, హామీలు నెరవేర్చడమే లక్ష్యమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులపై స్థానిక పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. బిఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 13 హామీలను 100 రోజులలోగా నెరవేరుస్తామని, దానిలో ఆరుగ్యారంటీ పధకాలను నెరవేర్చే బాధ్యత మాది అంటూ ఆనాడు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క స్వయంగా సంతకాలు చేసిన కార్డులను పేద ప్రజలకు పంపిణీ చేసి మభ్యపెట్టారని ఆరోపించారు. ఇప్పటివరకు హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం పై ప్రతిపక్ష హోదాలో తవ



పాత్రను పోషించాల్సి వస్తుందనుకోలేదని హెద్దేవా చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు,మండల నాయకులు రావుల శ్రీనివాసరావు,మాజీ కోఆప్షన్ సభ్యుడు బుడే,అబ్దుల్ జిన్నా,యార్లగడ్డ శ్రీనివాస్, ఉయ్యాల వెంకటేష్,కాసిని శ్రీను తదితరులు ఉన్నారు.

# జలాభిషేకాలు ప్రత్యేక హోమాలతో కొనసాగిన పవిత్ర బ్రహ్మోత్సవాలు





**కారేపల్లి ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ తల్లి పవిత్ర బ్రహ్మోత్స వాలలో భాగంగాజలాభిషేకాలు ప్రత్యేక హోమాలు తో పవిత్ర ఉత్స వాలు గురువారం మంగళవారం రెండవ రోజు కొనసాగాయి. వేద పండితులు కొనమంచిలి ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం ప్రాతఃకాల మంటప పూజలు, పారాయణాలు అమ్మవారికి నవ కలశ స్నపనము, భ్రమరాంబ సమేత రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, చేశారు. అనంతరం అమ్మవారికి జలబిందల అభిషేకము, మహిళల సామూహిక కుంకుమార్చన, తీర్థ ప్రసాద వినియోగం, పేద పారాయణం ,మహా విద్యా పారాయణం, పవిత్రంగా హోమములు, శ్రీ మహాకాళి, మహాలక్ష్మి ,మహాసరస్వతి, శ్రీ కోట మైసమ్మ అమ్మవారికి ప్రీతిగా బగలాముఖి మంత్ర హోమము, అనంతరం నీరాజనం, మంత్రపుష్పములు, దర్బారు సేవ, నక్షత్ర హారతి భక్తులకు తీర్థప్రసాదాలు నిర్వాహ కమిటీ ఎండోమెంట్ సిబ్బంది అందజేశారు. వైరా శాసనసభ్యులు మాలో రామదాసు నాయక్ కోట మైసమ్మ ఆలయానికి విశిష్ట అతిథిగా వచ్చిన క్రమంలో పాండ్రి ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు ఈవో వేణుగోపాలచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# కామేపల్లి శివాలయం జీర్ణోద్ధారణ కార్యక్రమము ప్రారంభం

## - వైభవంగా లక్ష్మీ గణపతి హోమం

**కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**





మండల కేంద్రమైన కామేపల్లిలోని పురాతన శివాలయం పునరుద్ధరణ కార్యక్రమాన్ని మంగళవారం లక్ష్మీ గణపతి హోమంతో ప్రారంభించారు.సుమారు 150 సంవత్సరాల పూర్వం నిర్మించిన శ్రీ బాల త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయం (శివాలయం) పూర్తిగా శిధిలావస్థకు చేరడంతో భక్తులు, గ్రామస్తులు దానిని పునర్ నిర్మించేందుకే పూనుకున్నారు.దానిలో భాగంగా ఈనెల 10వ,తేదీన జీర్ణోద్ధారణ కార్యక్రమం చేపట్టనున్నారు.అందులో భాగంగా మంగళవారం శివాభిషేకం,విశేష పూజలు, లక్ష్మీ గణపతి హోమాన్ని వేద పండితులు బలగం భార్గవ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రకంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం 10వ తేదీన జరిగే కార్యక్రమానికి భక్తులందరూ కుటుంబ సభ్యులతో తెల్లవారు జామున మూడు గంటలకే చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పూజారులు సాయి రామకృష్ణ నరసింహ శర్మ,గొట్టువర్తి శివాజీ,దమ్మా లపాటి శివాజీ,బండి శ్రీనివాస్, రాందాస్,కృష్ణమూర్తి, నాగేష్, మహాంకాళి రామనరసయ్య, ఎర్ర తిరుపతిరావు, కోటగిరి రాము, సాయి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ పోరాటంలో అక్రమ అరెస్టులు దుర్మార్గం: సిపిఎం

**కొణిజర్ల ఏప్రిల్ 01 ప్రభాతవార్త:**




ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు సిపిఎం అనుబంధ సంఘాలు పోరాటాలు చేస్తుంటే, మరో ప్రక్క అదే ప్రభుత్వ పాలకులు అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గం అని కొణిజర్ల సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూములను అమ్మాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు సిపిఐ(ఎం) పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకులు ఎక్కడికక్కడే మంగళవారం తెల్లవారుజామున అక్రమ అరెస్టులు చేశారని అందులో భాగంగా కొణిజర్ల మండల పార్టీకి చెందిన జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ తాళ్లపల్లి కృష్ణ, వైరా టౌన్ పార్టీ కార్యదర్శి కామ్రేడ్ చింతనిప్పు చలపతి పార్టీ మండల సీనియర్ నాయకులు మోత్కూర్ వెంకటేశ్వరరావు, పార్టీ మండల నాయకులు యరమల మాధవరెడ్డి, షేక్ అఫ్జల్ లను అక్రమంగా అరెస్టు చేశారని ఇది చాలా దుర్మార్గమని ప్రజాస్వామ్యంలో ఇలాంటివి సమంజసం కాదని దీనిని సిపిఎం పార్టీ కొనిజర్ల మండలం కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రజలు గత ప్రభుత్వంతో విసిగిపోయి ఈ ప్రభుత్వం మీద ఎన్నో ఆశలు పెట్టుకుని అధికారంలోనికి తీసుకువచ్చారని ..ఆ ప్రజల ఆశలను వమ్ము చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ప్రజావ్యతిరేక నిర్ణయాలై ఉంటున్నాయని ఇది ప్రభుత్వానికి ఏమాత్రం క్షేమం కాదని, ప్రజలకు అనుకూలంగా ప్రభుత్వ పాలన ఉండాలని అన్నారు. ప్రజల ఆస్తులకు కాపలా కుక్కనౌతా అని ప్రజలకు చెప్పి వచ్చిన ప్రతి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూనే వుంది హైదరాబాద్ నగరంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడాన్ని సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ భూములను సెంట్రల్ యూనివర్సిటీకే ఉంచాలన్నారు. రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా రేపు అన్ని మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400ఎకరాల విక్రయం నిలుపుదల చేయాలి

## - అరెస్ట్ చేసి జైలుకు పంపిన విద్యార్థి సంఘం నాయకులను బేషరతుగా విడుదల చేయాలి

**వైరా,ఏప్రిల్01,ప్రభాతవార్త:**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి నిరసిస్తూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ధర్నా నేపథ్యంలో వైరా పోలీసులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు, పట్టణ కమిటీ సభ్యులు తోట కృష్ణవేణిలను తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్ చేశారు. వైరాలో అరెస్ట్ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఎం సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి ప్రపంచంలో గుర్తింపు కలిగిన యూనివర్శిటీ, యూనివర్శిటీ భూములు రాష్ట్ర ప్రభుత్వం విక్రయం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు ప్రజల అత్యంత ఆనందంగా జరుపుకునే ఉగాది పండుగ రోజున భూములు స్వాధీనం కోసం ప్రభుత్వం జెసిబి, దోజర్లు పంపి చదును చేయడంతో విద్యార్థులు యూనివర్శిటీ భూములు ప్రభుత్వ స్వాధీనం చేసుకొని విక్రయం చేయవద్దని ఉద్యమం చేయడంతో విద్యార్థులు పైన అత్యంత క్రూరంగా దాడి చేసి అరెస్ట్ చేసి జైలుకు పంపారని వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని కోరారు.

# 25 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మొక్కు చెల్లించుకున్న పిఆర్‌టియు

**వైరా,ఏప్రిల్01,ప్రభాతవార్త:**



పిఆర్‌టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పింగళి శ్రీపాల్ రెడ్డి గెలిచిన సందర్భంగా ఖమ్మం ఇందిరానగర్ వినాయకుని ఆలయం నుండి వైరా పాత శివాలయం వరకు జిల్లా అధ్యక్షులు వైవి ఆధ్వర్యంలో శ్రీపాల్‌రెడ్డి గెలుపు పురస్కరించుకొని పాదయాత్ర చేయడం చేశారు. వారికి పిఆర్‌టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు ఆధ్వర్యంలో స్వాగత ఏర్పాట్లు చేసి ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పిఆర్‌టియు కుటుంబ సభ్యులందరికి వేద ఆశీర్వచనం ఇచ్చి అందరి కుటుంబాలు చల్లగా ఉండాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు యలమదినద వెంకటేశ్వర్లు వైవి మాట్లాడుతూ చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా ఖమ్మం నుండి 25 కిలోమీటర్లు పాదయానరత చేసి మొక్కు తీర్చుకోవడం ఆనందంగా ఉందని, పిఆర్‌టియు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి రాబోయే ఆరు సంవత్సరాల్లో ఉపాధ్యాయులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. అనంతరం వైరా ప్రాజెక్టు అలుగుల వద్ద దాసాంజనేయ స్వామి వారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# జే.వి.ఆర్ పి ఓ,మేనేజర్‌ని, సన్మానించిన ఐఎన్‌టియుసి

## - సింగరేణి యాజమాన్యంచే అభినందన సభ

**సత్తుపల్లి ఏప్రిల్ 1 (ప్రభాతవార్త :**





సత్తుపల్లి సింగరేణి జే.వి.ఆర్ ఓసిలో అత్యధికంగా ఉత్పత్తి సాధించిన ఉద్యోగులను అభినందిస్తూ యాజమాన్యం జే.వి.ఆర్ ఓసి ప్రాంగణంలో మంగళవారం అభినందన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి యూనియన్ ప్రతినిధులుగా బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , ఫిట్ సెక్రటరీ రామారావు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలోనే అత్యధికంగా సమిష్టి కృషి తో ఉత్పత్తి సాధించిన అధికారులకు , ఉద్యోగులకు ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ ప్రసాద్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలనిసత్తుపల్లి ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సహకరించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహ్లాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జే.వి.ఆర్ ఓసి మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు, మేనేజర్ ( ఆపరేషన్స్ ) దుర్గా ప్రసాద్, సీనియర్ పి.ఓ దేవదాస్, అధికారులు, రమాకాంత్, గిద్ద రాజు, భాస్కరరావు, అఖిల్, విక్రమ్ బాబు, గోవింద్, యూనియన్ ప్రతినిధులు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు. పి ఓ, మేనేజర్‌ని సన్మానించిన ఐఎన్‌టియుసి.. సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, మేనేజర్ రాజేశ్వరరావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టియుసి బృందం. భవిష్యత్తులో సింగరేణి సంస్థ పురో అభివృద్ధికి నిర్దేశిత లక్ష్యం సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. సత్తుపల్లి ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగప్రకాష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు కోటి, ఐ.వి రెడ్డి, సురేష్, పొట్టి కిరణ్, సుదర్శన్, తిరుమలరావు, రాజేందర్, రాంచందర్, సత్తార్ బాబు, మురళి, కిషన్ రావు, లింగమూర్తి, సదయ, చంద్రశేఖర్, సందీప్, దసరి శ్రీనివాస్, కనకరావు, రమేష్, మాలోత్తు అశోక్, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# సీనియర్ బీఆర్ఎస్ నాయకుడికి సండ్ర పరామర్శ

**పెనుబల్లి, ఏప్రిల్ 01, (ప్రభాతవార్త :**



సీనియర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ళూరి శేఖర్‌రావును సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పరామర్శించారు. పెనుబల్లి మండలం, అడవిమల్లేలకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు తాళ్ళూరి శేఖర్‌రావు గత రెండు రోజుల క్రింద అస్వస్థతకు గురై ఖమ్మంలోని స్తంభాద్రి ప్రైవేట్ వైద్యశాల నందు చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న సండ్ర వైద్యశాలకు వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్యులతో మాట్లాడి సరైన చికిత్స అందించాలని కోరారు.

# ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం..

## - వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రె సిడెంట్ దండు

**సత్తుపల్లి ఏప్రిల్ 1 (ప్రభాతవార్త :**



ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి దేశవ్యాప్తంగా కొట్లాదిమంది కూలీల పొట్ట కొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం బిజెపి ప్రయత్నం చేస్తుందని అట్టి కుట్రలను తిప్పి కొట్టి ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం బికె ఎం యు ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామసభల్లో భాగంగా సత్తుపల్లి మండలం గంగారం బేతపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పథకానికి 2007లో 1,50,000 కోట్లు కేటాయింపులు జరిగితే నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు కోత పెట్టి కేవలం 80 వేల కోట్లు కేటాయించి వాటిని ఖర్చు పెట్టకుండా చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు ప్రధాని అదానిఅంబానీలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీలకు కూలి రేటుపెంచేందుకు చేతులు రావడంలేదని విమర్శించారు. కూలీలకు ఏడు రూపాయల కూలి పెంచి కూలీల పట్ల చవితి తల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసి కూలీలకు పని లేకుండా చేయటం కోసం కూలీల పొట్ట కొట్టేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు సాగిస్తుందని వ్యవసాయ కూలీల ఐక్యంగా కుట్రను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సంవత్సరానికి ..200 రోజులు పనులు కల్పించి రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు ఇచ్చిన హామీలు భూమిలేని ప్రతి కూలీకి 12,000 వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులతో సంబంధం లేకుండా డబ్బులు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలు అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధరలు తగ్గించి 14 రకాల నిత్యావసర సరుకులు సబ్సిడీపై ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బికె ఏం యు నాయకులు గుంజ సత్యం మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె రంజాన్ బి యువజన సమైక్య కన్వీనర్ ఎస్ కె హమీద్ సీతార రావమ్మ మాజీ సర్పంచ్ నల్లంటి లక్ష్మి అలివేలు తాటి పొట్టయ్య వెంకటేశ్వరమ్మ సత్యవతి మహాలక్ష్మి సీతమ్మ రాజ్యలక్ష్మి కృష్ణ ప్రసాదు 400 మంది పైగా కూలీలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

## - సొసైటీ చైర్మన్ పాలెపు

**కల్లూరు, ఏప్రిల్ 01, (ప్రభాతవార్త:**

రైతులు కష్టించిన పంట ధాన్యం పొనుగోలు కేంద్రాలకే తరలించి ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధరను స్వీకరించాలని దళారుల నుండి మోస పూరితమైన మాటలకు రైతులు ప్రభుత్వం కల్పించే సన్న రకం ధాన్యాన్ని కి 500 రూపాయల బోనస్ పొందాలని చెన్నూరు సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు అన్నారు. మంగళవారం కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి రూప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలగా ఏ గ్రేడ్ కింటాకు రూ. 2320, బి గ్రేడ్ రూ. 2300 రూపాయలు గిట్టుబాటు ధరను కల్పించిందని సన్నాలకు రూ. 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం అందిస్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ చెన్నూరు సొసైటీ పరిధిలోని ఏడు గ్రామాలలో రైతుల యొక్క ధాన్యాన్ని సొసైటీలకు తరలించి ప్రభుత్వం కల్పించే బోనస్ ను పొందాలని అదేవిధంగా దళారుల చేతుల్లో మోసపోకుండా గిట్టుబాటును పొందాలని ధాన్యం కాటా వేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని వెనువెంటనే ప్రభుత్వం కల్పించే 500 రూపాయలు సన్నాలుకు బోనస్ లభిస్తుందని ప్రతి ఒక్క రైతు ఖరీఫ్ కాలంలో ఏ విధంగా రైతు ఖాతాల్లో బోనస్ జమ అయిందో అదే ఖాతాల్లో రైతుల అకౌంట్లో 48 గంటల్లోనే రైతులు వరి ధాన్యానికి కాటా వేసిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని దీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సొసైటీ కార్యదర్శి దేవరపల్లి మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెనుబల్లి, ఏప్రిల్ 01, (ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల ద్వారా అమలు చేయబోతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ముత్తగూడెం లో బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. అర్హులైన వారికి త్వరలో రేషన్ కార్డులు మంజూరు అవుతాయిని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, గుదూరు మాదవరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**పెనుబల్లి, ఏప్రిల్ 01, (ప్రభాతవార్త :**





హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను వేలం వేయటాన్ని నిరసిస్తూ హైదరాబాద్ వెళ్లటానికి బయలుదేరిన పెనుబల్లి మండల సిపిఎం నాయకులను, సిపిఎం కార్యకర్తలను అర్ధరాత్రి అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేటువంటి విలువైన హెచ్సీయూ యూనివర్సిటీ భూములను వేలం పెట్టడం అంటే తెలంగాణ విద్యార్థి లోకానికి తీవ్ర నష్టం అని అన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు జరిపే నిరసనకు సిపిఎం ఎస్ఎఫ్ఐ మద్దతు ప్రకటించగా ఈ మద్దతుకు బయలుదేరిన సిపిఎం ఎస్ ఎఫ్ ఐ కార్యకర్తలను చిమట విశ్వనాథం, బెజవాడ సాయి శేషు, గుడిమెట్ల బాబు, కార్యకర్తలను ప్రభుత్వం అప్రజాస్వామికంగా అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలను ఆపలేరని ఇప్పటికైనా ప్రభుత్వం యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపి విద్యారంగాన్ని రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూములను కాపాడటం కోసం తెలంగాణ ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు.

# అప్పు కట్టలేదని డీసీసీబీ మేనేజర్ దౌర్జన్యం

-గొర్రెలను ఎత్తుకెళ్లిన బ్యాంకు సిబ్బంది
-కూసుమంచి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
-రుణగ్రహీత ఇంటి మీదకి వెళ్లి జప్తు..?
-పండుగ రోజు రుణగ్రహీత గ్రామంలో హల్ చల్
-తీవ్ర మనస్థాపానికి గురైన కుటుంబ సభ్యులు

కూసుమంచి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :



కూసుమంచి డీసీసీబి బ్యాంకు మేనేజర్ ఒక చిరు రుణగ్రహీతపై ప్రతాపం చూపింది. గతంలో బ్యాంకుల వాళ్లు అప్పు కట్టలేదని





ఇండ్ల దరవాజులు, కిటికీలు పీక్కోని తీసుకెళ్లిన వైనం చూసాం కాని ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటిమీద పడి గొర్రెలను తీసుకెళ్లిన ఘటన కూసుమంచి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని గోరీలపాడుతండాకు చెందిన నిరుద్యోగి బానోత్ లింగా అనే యువకుడు కూసుమంచి డీసీసీబీ బ్యాంకు లో రూ.50 వేల రూపాయలను ముద్ర లోన్ తీసుకొని మినీ బ్యాంక్ ద్వారా గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు ఇస్తూ ఉపాధి పొందుతున్నాడు. గత ఆరు నెలలుగా లింగా కుటుంబ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి చుట్టూ తిరగడంతో ఆర్థిక సమస్యలు ఏర్పడి గత ఆరు నెలలుగా ఈఎంఐలు చెల్లించ లేదు. దీంతో సోమవారం బ్యాంకు మేనేజర్ తమ సిబ్బందితో లింగా ఇంటి మీదకు వెళ్లి ఇప్పటికి ఇప్పుడే డబ్బులు కడతావా..? లేదా..? అంటూ పరుషంగా మాట్లాడుతూ ఎలాంటి సమయం ఇవ్వకుండానే దౌర్జన్యంగా మూడు గొర్రెలను తమ సిబ్బందితో కలిసి ఆటోలో తీసుకెళ్లారు. తండాలోని పెద్దమనుషులు, పలువురు నాయకులు చెప్పినా వినలేదు. బాధితుడు లింగా తనకు కొంత సమయమివ్వాలని బ్రతిమాలిడిన మేనేజర్ వినకుండా గొర్రెలను తరలించడంతో కొందరి పెద్ద మనుషలను తీసుకెళ్లి రూ.10వేల రూపాయిల రుణం చెల్లించడంతో గుట్టు చప్పుడు కాకుండా గొర్రెలను తిరిగి ఆటోలో బాధితుడు ఇంటికి తరలించారు. రంజాన్ సెలవు ఉండటంతో విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. బాధితుడు నెత్తినోరు కొట్టుకున్న సమయం ఇవ్వక పోగా బ్యాంకు సిబ్బంది నిర్వాకంపై మండల ప్రజలు విస్తుపోతున్నారు. లక్షలకు, లక్షలు లోన్లు తీసుకోని ఎగవేత వేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోని బ్యాంకులు ఇలా చిరు నిరుద్యోగ గిరిజన యువకుడి పై దౌర్జన్యంగా వ్యవహరించి ఇంటి మీదకు వెళ్ళి గొర్రెలను ఎత్తుకెళ్లడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# రాబోవు రోజులు ఎర్రజెండావే..

-సిపిఐ నేతలు మొహమ్మద్ మోలానా, దండి సురేష్
-అట్టహాసంగా మద్దులపల్లి గ్రామ శాఖ మహాసభ

ఖమ్మం రూరల్ ప్రభాత వార్త:






ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న కార్పోరేట్ విధానాలపై నిస్వార్థంగా ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాలని రాజకీయ విశ్లేషకులు, ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి లో గ్రామ శాఖ మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత మద్దులపల్లి గ్రామంలో, మహాసభ వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాలను మొహమ్మద్ మోలానా, దండి సురేష్ ఆవిష్కరించారు. అనంతరం శాఖా కార్యదర్శి రెంటాల శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు... 100 సంవత్సరాల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించినప్పటికీ ఏనాడు అధికారం పదవుల కోసం వెంపర్లాడలేదన్నారు. కేవలం పేద ప్రజల పక్షాన ఎర్రజెండా చేతబట్టి నాటి నుంచి నేటి వరకు పోరాడుతూ అజరామరంగా నిలిచిందన్నారు. కార్మిక, కర్షకతో పాటు పలు చట్టాలు సిపిఐ పోరాట ఫలితంగానే వచ్చాయన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా కేవలం బడా బాబుల కే అందుబాటులో ఉన్న బ్యాంకులను ప్రైవేటీకరణ నుంచి జాతీయం చేయడంలో కమ్యూనిస్టుల పోరాటమే ఉందన్నారు. కమ్యూనిస్టులకు ఎంపీ ,ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధి ,అధికారం అనే పదవులు అవసరం లేదని ఎర్రజెండా చేతబట్టి ప్రజల సమస్యలపై చేసే పోరాటమే అతి పెద్ద పదవి అన్నారు. ఈ సందర్భంగా మహాసభను నిర్వహించిన మద్దులపల్లి శాఖను ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా సిపిఐ శాఖ కమిటీ తో పాటు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ మహిళా సమాఖ్య కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి , జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ ,మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్, దండి రంగారావు, తేలపూడి రాము, షేక్ జానీ మియా,బానోతు గడ్డ, పాల్తియా శ్రీను, వెంపటి రాము, శాఖ సెక్రటరీ రెంటాల శ్రీరాములు, కొప్పుల మంగయ్య, బండారు కామేశ్వరరావు, కొమరబత్తిని ఉపేందర్, వనపర్ల ఉపేందర్, పోతుల ప్రసాద్, బుదారపు, కొప్పుల వెంకటేశ్వర్లు, శ్రీను, బొల్లెద్దు రాము, ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, యువజన సంఘం సభ్యులు వనపర్ల సాయి మధు, వనపర్ల శశి, తోట గుణశేఖర్, దార్ల ఉపేందర్, మిరియాల నరుణ్ తేజ్, అక్కినపల్లి దేవయ్య, రెబ్బ గొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులంతా ఐక్యంగా ఉండాలి

కూసుమంచి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :



సీఐటీయూ అనుబంధం భవన నిర్మాణం కార్మిక సంఘం (సీడబ్ల్యూఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో ప్రపంచం కార్మికుల దినోత్సవం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించాలని మండల అధ్యక్షులు పడిశాల శేషయ్య పిలుపునిచ్చారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతీ కార్మికున్ని కలిసి మన సంఘం లక్ష్యాలు, విధి విధానాలు వివరించి మన సంఘంలో భవన నిర్మాణం కార్మికులకు సభ్యత్వం కల్పించి, సంఘాన్ని భాలోపేతం చేయాలని కోరారు. అదే విధంగా ఈ నెలలో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం కూసుమంచి గ్రామం కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకొన్నారు. నూతన అధ్యక్షులుగా మంద శ్రీనివాస్, కార్యదర్శిగా దిగుంట్ల ఉపేంద్ర చారి, తో పాటుగా మరో 7 సభ్యులను నియమించుకొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ మండల కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పాడిశాల శేషయ్య, కార్యదర్శి భూక్యా హుస్సేన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోశం నాగార్జున, ఉపాధ్యక్షులు దిగుంట ఉపేంద్ర చారి, సహాయ కార్యదర్శి శానం కృష్ణ, గౌరవ అధ్యక్షులు పదిర శ్రీనివాస్, కుసుమంచి గ్రామ అధ్యక్షులు మంద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# సన్నబియ్యం ముమ్మాటికీ కేంద్రపథకమే

-జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

కూసుమంచి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :



తెలంగాణలో పౌరసరఫరాల శాఖ నుంచి ప్రజలకు పంపిణీ అవుతున్న సన్నబియ్యం పథకం ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ పథకమని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కూసుమంచిలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ పథకం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం నుంచి అందిస్తుంటే తెలంగాణలో నాయకులు తాము ఇస్తున్నట్లు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. రేషన్ షాపుల వద్ద ప్రధాని మోదీ ఫొటో లేకుండా రేషన్ పంపిణీ చేస్తే డీలర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రపథకాల పట్ల ప్రజలకు అవగాహన లేకుండా చేస్తుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. వందశాతం డిజిటలైజేషన్ ద్వారా, అత్యంత పారదర్శకంగా ఈ పీవోఎస్ యంత్రాల సాయంతో ఒక్కోవ్యక్తికి ఆరు కేజీల బియ్యంఅందిస్తుందని తెలిపారు. ఆరు కేజీలలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక్కకేజీకి మాత్రమే ఖర్చు భరిస్తుందని తెలిపారు. కూసుమంచి మండలంలో కొంతమంది రేషన్ డీలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగా వ్యవహరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

కూసుమంచి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు భూములను రక్షించాలని సీపీఎం ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళుతున్నటువంటి వారిని ముందస్తు అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దుశ్చర్య అని సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామ్య పాలన కొనసాస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఏడవ గ్యారెంటీగా ప్రజా పాలన కొనసాగిస్తామని చెప్పడం జరిగింది. ప్రజల కనీస సమస్యలను చెప్పుకోవడానికి వీలు లేని విధంగా ముందస్తు అరెస్టులు చేస్తూ ఫోన్లు చేసి నాయకులను పిలిపించడం పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం అనైతిక చర్యగా భావిస్తూ మంగళవారం కూసుమంచి మండల పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడారు. అరెస్టయిన వారిలో తోటకూరి రాజశేఖర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ, జగదీష్ లు ఉన్నారు.

# పూజారి సూర్యచంద్రరావుకు పలువురు కాంగ్రెస్ నేతల పరామర్శ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ సెక్రటరి పూజారి సూర్యచంద్రరావు తండ్రి పూజారి వీరభద్రారావు ఇటీవల మరణించారు. కాగా మంగళవారం పూజారి సూర్యచంద్రరావును పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు )మాజీ సర్పంచ్ మట్ట శివాజీ, చంటి, దర్మేంద్ర రెడ్డి , శంకర్ ,కోటేశ్వరరావు తదితరనాయకులు పాల్గొన్నారు.

# ఆక్రమిత స్మశాన డొంక స్థలాల్ని స్వాధీనం చేసుకోండి

## -అధికారుల ప్రాథమిక నివేదిక పై డిప్యూటీ సీఎం ఆదేశాలు -హైడ్రా తరహా నిర్ణయాలకు శ్రీకారం..?

## - త్వరలోనే పట్టణంలోని ఆక్రమిత భూములపై సర్వే - వార్త కథనంపై తుది కదలి





(మధిర ప్రభాతవార్త)

రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఆక్రమిత స్థలాలు, చెరువులు నాళాలు స్వాధీనంపై హైడ్రా పేరుతో సారించిన దృష్టి మధిర మున్సిపాలిటీ పరిధిలో కూడా శ్రీకారం చుట్టనుందని తెలుస్తోంది. మధిర పట్టణంలో ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయానికి సమీపంలో ఉన్న హిందూ స్మశాన వాటిక పరిధిలో ఉన్న 10.2 ఎకరాల స్థలం, దానికి ఆనుకొని ఉన్న డొంక స్థలం ఆక్రమణ లపై ఎట్టకేలకు స్వాధీనం చేసుకునేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మోఖిక ఆదేశాలు ఇచ్చారు. సర్వే నెంబర్ 424 స్మశాన వాటిక స్థలం, దానికి అనుబంధంగా ఉన్న డొంక పై ప్రభాతవార్త ప్రచురించిన కథనంపై స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ ఏడాది జనవరి 17న జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఆదేశాలతో హిందూ స్మశాన వాటిక స్థలంతో పాటు సమీపంలో ఉన్న డొంక దారి స్థలంపై జిల్లా సర్వే అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ల సంయుక్త పర్యవేక్షణలో సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే.

డిప్యూటీ సీఎం ఆదేశాలతో పూర్తిస్థాయి నివేదికలను ఆక్రమణదారుల వివరాలను ఆక్రమణకు గురైన స్థలాల వివరాలను తయారుచేసిన అధికారులు నివేదికను కలెక్టర్కు అందజేశారు. ఆయన సూచనల మేరకు ఫిబ్రవరి 7న ఆక్రమణదారులుగా గుర్తించిన 32 మంది కి నోటీసులను పంపిణీ చేసే ప్రక్రియను రెవిన్యూ మున్సిపల్ యంత్రాంగం సంయుక్తంగా చేశారు. అధికారులు నోటీసులు జారీ చేసిన తర్వాత 15 రోజుల కాల పరిమితితో వివరణ ఇచ్చుకునేందుకు అవకాశం కల్పించారు. ప్రధానంగా నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ భవన నిర్మాణం, మిలీనియం స్కూల్ లో కొంత భాగం, ఇతర ప్రైవేటు వ్యక్తులు కూడా డొంకస్థలాన్ని ఆక్రమించి భవన నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు నివేదిక లో పొందుపరిచారు. ఈ నివేదికను డిప్యూటీ సీఎం దృష్టికి జిల్లా కలెక్టర్కు తాసిల్దార్ సమర్పించడం జరిగింది. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో తుది నిర్ణయం ఆలస్యమైనట్లు సమాచారం. ఉగాది పర్వదినం నాడు మదిరకు వచ్చిన డిప్యూటీ సీఎం దృష్టికి రెవిన్యూ మున్సిపల్ అధికారులు ఆక్రమణ స్థలాల అంశం విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో మరో మారు పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన ఈ స్థలాలను స్వాధీనం చేసుకునే దిశగా తక్షణం చర్యలు చేపట్టాలని మోఖికమైన ఆదేశాలు ఇచ్చినట్లు తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు.

దీనిపై కలెక్టర్ నుండి నిబంధనలకు అనుగుణంగా ఆదేశాలు తీసుకుని త్వరలోనే హిందూ స్మశాన వాటిక స్థలం, ప్రభుత్వ డొంకస్థలం ను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. డొంకస్థలంగా గుర్తించిన భూమిలో ఆక్రమణ/అనుభవంలో ఉన్నవారు 6881 స్వే. యార్డ్ ల భూమిలో ఓపెన్ ప్లాట్లుగా 2120 స్క్వేర్ యార్డ్లు భూమి ఉంది. మిగిలిన దానిలో నారాయణ స్కూల్ భోనగిరి వనజ 2040 వాసిరెడ్డి అమూల్య(మిలీనియం స్కూల్) 705, వాసిరెడ్డి సతీష్ 270, చప్పిడి నాగమణి 450, షేక్ జాన్ బి 147, దొంతబోయిన పద్మ 300, మడుపల్లి నాగరాజు 310, గద్దల కృష్ణ 220, మొగిలి అలివేలు 144 సూర్యదేవర జయలక్ష్మి ్మ 150 పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ 25 స్క్వేర్ యార్డుల భూమిని ఆక్రమించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే స్మశాన వాటిక సంబంధించి 424 సర్వేలో.. ఆక్రమణలు బోనగిరి వనజ(నారాయణ స్కూల్) 370, తుమ్మలపల్లి నాగేశ్వరరావు 300 అద్దంకి వీరయ్య 155, మల్లెల లక్ష్మి ్మ 150, తిరుపతి ఝాన్సీ 52, పొన్నం దానియేలు (చర్చి) 45, కేశవపట్నం వెంకటేశ్వర్లు 150 తిరునగరి పద్మావతి 50 అద్దంకి గోపి 100 కొల్లా శీను 798 ముంగి ఎల్లయ్య 200 ముంగి శీను 200 అద్దంకి వెంకటేశ్వర్లు 150 ముంగి చిన్నయ్య 100 అద్దంకి వెంకట రాములు 250, ముంగి వెంకయ్య 131, ముంగి బంగారు 76, పొన్నం దానియేలు 38, గుర్తు తెలియని వ్యక్తి 400, మల్లెల లక్ష్మీ ్మబాయమ్మ(బొట్టు మాంబ) 560, మొత్తం4275 స్క్వేర్ యాడ్ ల భూమి ని వారి ఆధీనంలో (ఆక్రమణ)లో ఉన్నట్లు అధికారులు తేల్చారు. కాగా, కాగా అధికారులు గుర్తించిన నాలుగు ఎకరాల స్థలంలో కొంత ప్రాంతం పేద వర్గాలకు చెందిన కుటుంబాలు నివసిస్తుండటం, వీరు సమీపంలో ఉన్న మరో సర్వే నెంబర్ కు చెందిన యజమాని నుండి భూమిని కొనుగోలు చేసినట్లు డాక్యుమెంట్స్ అధికారులకు చూపడం జరిగింది. అయితే వారు స్మశాన స్థలంలో నిర్మాణాలు చేపట్టడం తో ఈ విషయమై కలెక్టర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

అలాగే ఖాళీ ప్రదేశాలుగా ఉన్న మల్లెం లక్షీ ్మబాయమ్మ (బొట్టుమాంబ), స్థానికంగా ఉన్న ప్రముఖ వైద్యుడు సతీష్ కు సంబంధించి ఆక్రమణలో ఉన్నట్లు చూపిన భూమి నివేశణ స్థలంగానే ఉన్న క్రమంలో భూమి ని స్వాధీనపరిచేందుకు వారు సమ్మతించడం జరిగినట్లు అధికారులు తెలిపారు.

సుమారు 15 ఏళ్లుగా హిందూ స్మశాన వాటిక స్థలం ఆక్రమణ లపై నెలకొన్న వివాదానికి ఎట్టకేలకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునే దిశగా స్వయంగా డిప్యూటీ సీఎం ఆదేశాలు ఇవ్వడం తో అంతిమంగా ఈ ఆక్రమణలపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారనే విషయానికి తుది రూపం ఇచ్చినట్లు అయింది. మధిర పట్టణంలో ప్రభుత్వ స్థలాలు డొంకలు విలువైన స్థలాలు రికార్డులను తారుమారు చేసి పట్టణంలోని బడాబాబులుగా చలామణి అవుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ వెంచర్లను వేసి అమ్ముకున్నట్లు ఎన్నో ఏళ్లుగా ఫిర్యాదులు ఉన్నా అధికారులు స్పందించని పరిస్థితి. ప్రస్తుతం ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వయంగా డిప్యూటీ సీఎం స్మశాన వాటిక స్థలం, ప్రభుత్వ డొంకపై దృష్టి సారించడంతో పట్టణంలో అన్యాక్రాంతమైన అనేక ప్రభుత్వ స్థలాలు డొంక స్థలాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకుంటారన్న విషయమై ప్రజల్లో చర్చ జరుగుతోంది. హైడ్రా తరహా నిర్ణయాలకు అధికారులు సిద్ధమవుతుండడంతో ఆక్రమణలు అన్యాక్రాంతాలతో సొమ్ము చేసుకున్న బడా బాబుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. మధిర పట్టణంలో విలువైన ప్రభుత్వ భూములు ఉండగా ఇవి రికార్డు పరంగా కనుమరుగు కావడం కోసమెరుపు. త్వరలోనే పట్టణంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు డొంక భూముల విషయమై సర్వే నిర్వహించనున్నట్లు

# 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు

ఖమ్మం, ఏప్రిల్ 01, ప్రభాత వార్త :

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందన్నారు. చిన్న నీటి పారుదల రంగం లో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఉంటుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇచ్చారని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్పోర్టల్లోదరఖాస్తు చేయాలన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# జె.ఇ.ఇ. మెయిన్స్ బి. ఆర్క్ రెండవ విడత పరీక్ష కేంద్రాల ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కోఆర్డినేటర్ ఆర్.పార్వతీ రెడ్డి



ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 1:

దేశవ్యాప్తంగా ఎన్. టి. ఏ వారు నిర్వహించే జె.ఇ.ఇ మెయిన్స్ , బి. ఆర్క్ రెండవ విడత 2025 పరీక్షలకు గాను ఖమ్మం జిల్లాలో పరీక్ష కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ ఆర్. పార్వతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలుగా బొమ్మ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, ఎస్.బి.ఐ. టి ఇంజనీరింగ్ కళాశాల, విజయ ఇంజనీరింగ్ కళాశాల, మొత్తం 4 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. ఈనెల 2, 3, 4 మరియు 7,8,9 తారీఖుల్లో జె.ఇ.ఇ మెయిన్స్ బి. ఆర్క్ రెండవ విడత మూడురోజులకు గానూ 3,096 మంది విద్యార్థినీ, విద్యార్థులు 4 పరీక్ష కేంద్రాలలో హాజరు కానున్నారు. అలాగే 7,8,9 తారీఖులలో నిర్వహించే విద్యార్థుల సంఖ్యను 5వ తారీఖులోపు ఎన్.టి.ఏ వారు తెలియపరుస్తారని జిల్లా కోఆర్డినేటర్ ఆర్. పార్వతి రెడ్డి గారు తెలియజేశారు. జేఈఈ మెయిన్స్ బి. ఆర్క్ పరీక్షలను రెండు షిఫ్టులుగా నిర్వహించనుండగా మొదటి షిఫ్ట్ ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 3 గం. నుండి సాయంత్రం 6 గ.ల వరకు జరుగుతాయన్నారు. ఉదయం 8:30 గం లకు మధ్యాహ్నం 2:30గంలకు పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తారని పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని, హాల్ టికెట్లో సూచించిన సమయం, నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ అనుసరించారని వారు వివరించారు. ఎన్.టి.ఏ. వారు నిర్వహించే ఈ పరీక్షలో ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తారని, ప్రభుత్వ గుర్తింపు కార్డు లేదా ఆధార్ కార్డుతో బొటన వేలిముద్ర అనుసంధానం చేయబడి ఉంటుందని, రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత మాత్రమే విద్యార్థులకు పరీక్ష వ్రాసే స్థానం నిర్దేశించబడుతుంది. కాబట్టి వేరే వారు పరీక్షలు రాసే అవకాశం లేదన్నారు. ప్రతి ఒక్కరు ఆధార్ కార్డ్ /పాస్ పోర్ట్ / రేషన్ కార్డ్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ట్రాన్స్పరెంట్ పెన్, అడ్మిట్ కార్డ్. అలాగే బి. ఆర్క్ పరీక్షకైతే పెన్సిల్, స్కేల్, రబ్బర్, జామెంట్రీ బాక్స్, వాటర్ బాటిల్ వెంట తీసుకొని రావాలని వారు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సాధారణ వస్త్రాలను ధరించి మరియు కాళ్ళకు బూట్లకు బదులుగా సాధారణ చెప్పులు ధరించి, ఎన్.టి.ఏ నిబంధనలు పాటించాలన్నారు. పరీక్ష అనంతరం రఫ్ బుక్ లెట్ ను డ్రాప్ బాక్స్ లో వేయాలి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ అడ్మిట్ కార్డులో సూచించిన సమయానికి రావాలన్నారు. ఈ సందర్భంగా పరీక్ష వ్రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కోఆర్డినేటర్ పార్వతీ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ



ఖమ్మం లీగల్ ఏప్రిల్ 1:

గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గం మంగళవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్ష కార్యదర్శులు తొండపు వెంకటేశ్వరరావు, గద్దల దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో కోర్టు ప్రాంగణంలో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని, న్యాయవాద సంక్షేమం పట్ల , సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తామని, బార్ మరియు బెంచ్ మంచి సంబంధాలను కొనసాగిస్తామని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు మోత్కూరి విజయ శాంత, కార్యదర్శిగా గద్దల దిలీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎం. నవీన్ కుమార్ గ్రంథాలయ కార్యదర్శి ఎస్ రాంబాబు, క్రీడల కార్యదర్శిగా కె .వి.వి లక్షి ్మ, కోశాధికారిగా పి. నరసిం హారావు, మహిళా ప్రతినిధిగా పి .ఇందిర లు బాధ్యతలు స్వీకరించారు. మాజీ కార్యవర్గం నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు, లీగల్ కంట్రిబ్యూటర్స్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.